

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

వాది ధర్మ యుద్ధం.. ధర్మం కాపాడేందుకే నా పోరాటం. పోలీసులు పెట్టిన అక్రమ కేసులన్నీ రాసి పెట్టుకున్నా. తప్పుడు కేసులు పెట్టినవారి పని చూస్తా. పోలీసులకూ జగన్ అన్యాయం చేశాడు. వై నాట్ 175 అని పులివెందులే అడుగుతోంది. ప్రాజెక్టులకు వైసీపీ చేసిన పాపం రాష్ట్రానికి తీరని ద్రోహం. అలమట్టి, తుంగభద్రపై ప్రాజెక్టులు కడుతున్నారు. గోదావరి నీళ్లు సీమకు రాకుంటే భవిష్యత్తులో తీవ్ర నష్టం. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం పాదయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2313.5** కి.మీ.

3-8-2023 నడిచిన దూరం: **13.9** కి.మీ.

# జగన్‌రెడ్డి రాజకీయానికి హైకోర్టు బ్రేక్

## అమరావతి ఆర్-5 జోన్‌లో ఇళ్లు కట్టడంపై నిషేధం

- హైకోర్టు తీర్పు అందరూ ఊహించినదే
- జగన్ రెడ్డికి తెలిసి కూడా పేదల పేరుతో రాజకీయం
- ఆశపెట్టి చెల్లని ఇళ్ల పట్టాలిచ్చి పేదలను దారుణంగా మోసం చేసిన ముఖ్యమంత్రి
- అనుమతి లేని ఇళ్లను కట్టి రూ.2,000 కోట్లు నష్టపోతే బాధ్యత ఎవరిదని ప్రశ్నించిన కోర్టు
- చంద్రబాబు ఎంతో సుందరంగా కట్టిన 5 వేల ఇళ్లను పేదలకు ఎందుకివ్వలేదు?
- అమరావతిపై జగన్ ఆగడాలకు రెండోసారి బ్రేక్ వేసిన హైకోర్టు

మాట తప్పి మడమ తిప్పి కక్ష పూరిత ధోరణితో రాజధాని అమరావతి విధ్వంసానికి కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆగడాలకు రాష్ట్ర హైకోర్టు నిన్న మరో సారి బ్రేక్ వేసింది. పేదల పట్ల నిరంతరం మొసలి కన్నీరు కారుస్తూ వారిని వంచనకు గురిచేస్తూ వస్తున్న ముఖ్యమంత్రి మరో రాజకీయ డ్రామాకి ఉన్నత న్యాయస్థానం అడ్డుపడింది. ఎంతో వివాదాస్పద రీతిలో రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్‌లో పేదల పేరిట ఇళ్ల నిర్మాణాన్ని హడావిడిగా చేపట్టిన కుట్రను కోర్టు నిలిపివేసింది. అమ రావతికి సంబంధించి సుప్రీంకోర్టు పరిశీల నలో ఉన్నపలు పిటీషన్లపై తుది తీర్పులు వచ్చేవరకు అట్టి ఇళ్ల నిర్మాణం చేపట్టరాదని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చింది.

న్యాయమూర్తులు సోమయాజులు, మానవేంద్రరాయ్, రవినాథ్ తెల్హారితో కూడిన త్రిసభ్య ధర్మాసనం జగన్ రెడ్డి





ప్రభుత్వ అనాలోచిత, బాధ్యతారహిత వైఖరిని తేటతెల్లం చేసింది. రాజధాని అమరావతికి భూములిచ్చిన పేదవారి ఇళ్ల కోసం అమరావతి మాస్టర్ ప్లాన్ లో(5 శాతం భూమిని కేటాయిస్తే..

- మిగతా 2వ పేజీలో...

### కోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వానికి బుద్ధి రావట్లేదు: చంద్రబాబు

అమరావతి ఆర్-5 జోన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. కోర్టు మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావట్లేదన్నారు. రైతుల భూమి వేరొకరికి ఇవ్వడానికి జగన్ ఎవరు అని ప్రశ్నించారు. రైతుల చేతిలోనే వారి కళ్లు పొడుస్తున్నారన్నారు. ఈ ముఖ్యమంత్రి అమరావతిలో ఇళ్ల నిర్మాణమని నాటకాలు ఆడాడు. హైకోర్టు, సుప్రీంకోర్టులో అన్ని సమస్యలు తొలగిపోయాయని చెప్పాడు. పేదల్ని వంచించే ప్రయత్నం చేశాడు. నేడు హైకోర్టు చాలా స్పష్టంగా

- మిగతా 2వ పేజీలో...

## హుషారుగా 2300 కి.మీ. మైలురాయికి చేరిన

# యువగళం యాత్ర!

- వరికపూడిశెల ఎత్తిపోతల పథకం కడతామని చెబుతూ శిలాఫలకం ఆవిష్కరణ
- దారిపొడవునా సమస్యలు విన్నవించిన స్థానికులు
- ఎమ్మెల్యే బ్రహ్మనాయుడిపై 74 ఏళ్ల వృద్ధుడి ఫిర్యాదు
- కోర్టు పనితో శుక్రవారం యాత్రకు విరామం



7


లోపలి పేజీల్లో..

రాప్తాడు ఎమ్మెల్యే అవినీతిపై చంద్రబాబు హెచ్చరిక 2

రాష్ట్ర రాజకీయాన్ని కుదిపేసిన చంద్రబాబు పులివెందుల పర్యటన 6

అప్పులపై జగన్ ప్రభుత్వ బుకాయింపులపై యనమల ఆగ్రహం 11

తిరుమల లడ్డూలో నాణ్యత లేమిపై బుచ్చి రామ్‌ప్రసాద్ మండిపాటు 12

ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం 17

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు ఆపేయండి: ఎన్జీటీ 3


కరువు సీమలో

### కియా పరిశ్రమను ఊహించారా?

జగన్ ప్రభుత్వానికి చంద్రబాబు సెల్ఫీ ఛాలెంజ్



6

బీసీల లెక్కలు తేల్చకుండా

### జగన్‌రెడ్డి ద్రోహం

12



యనమల రామకృష్ణుడు

వాలంటీర్లను అడ్డం పెట్టుకుని

### ప్రతిపక్షాల ఓట్లు తొలగిస్తున్నారు

విశాఖలో ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన టీడీపీ బృందం



10

చైతన్యరథం

# వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి అవినీతి సొమ్ము మొత్తం కక్కిస్తా

- కర్నాటకలో దాక్కున్నా లాక్కొస్తానని చంద్రబాబు హెచ్చరిక
- కర్రతో దాడికి వస్తే కర్రతోనే సమాధానం చెప్పాలని టీడీపీ శ్రేణులకు సూచన
- పేరూరు జలాశయం పనులు పూర్తి చేసి రైతాంగానికి న్యాయం చేస్తానని హామీ



అనంతపురం: అధికారంలోకి రాగానే అనంతపురం జిల్లాలో పేరూరు జలాశయం పనులు పూర్తి చేసి రైతాంగానికి న్యాయం చేస్తానని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. రూ.2వేల కోట్లు కొట్టేసి, సైకో అండతో విర్రవీగుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి కబ్జా చేసిన భూములు, సంపాదించిన అక్రమాస్తులన్నింటినీ టీడీపీ అధికారంలోకి రాగానే కక్కిస్తామని హెచ్చరించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలో అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ సందర్శించిన అనంతరం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ దొంగలు, దుర్మార్గుల్ని ఎలా దెబ్బతీయాలో దేవుడే చెప్పాడన్నారు. మీ పిల్లల సాక్షిగా ఎవరు ఎలాంటి వారో ప్రజలే ఆలోచించుకొని వచ్చే ఎన్నికల్లో నిర్ణయం తీసుకోవాలన్నారు. మంచిని ప్రోత్సహిస్తా.. చెడుని తుంచేస్తా. పోలీసులూ.. మీ అలవెన్సులు కట్ చేసి, మీ తోకలు కత్తిరించినా ఇంకా చట్ట ప్రకారం పనిచేయరా అని ప్రశ్నించారు.

### పేరూరు జలాశయాన్ని పక్కన పెట్టిన జగన్

స్వర్గీయ ఎన్టీఆర్ హంద్రీనీవా తీసుకొచ్చాక ఈ జిల్లా దశా దిశా మారింది. ఇక్కడి రైతులు నీటితో బంగారం పండిస్తారు. పంట వేయడానికి అవకాశమున్న చోట నీళ్లులేవు. నీళ్లుంటే పంటలకు అవకాశం లేదు. దక్షిణ భారతదేశంలో తక్కువ వర్షపాతమున్న జిల్లా అనంతపురమే. పేరూరు జలాశయం 1952 నుంచి 1959 మధ్యన 1.81 టీఎంసీల సామర్థ్యంతో, రూ.కోటి 69 లక్షలతో 10వేల ఎకరాలకు పైగా ఆయకట్టు కోసం నిర్మించారు. కుడికాలువ కింద 9 వేలకు పైగా ఎకరాలు.. ఎడమ కాలువ కింద 6వేల ఎకరాల కోసం నిర్మించారు. పాదయాత్ర సమయంలో ఈ ప్రాజెక్ట్ పరిశీలించాను. నీరుంటే ఈ జిల్లా అన్ని ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని భావించాను. ఈ ప్రాజెక్ట్ లో మొత్తం 6 లిఫ్టులు పెట్టాలని, అప్పట్లోనే రూ. 806 కోట్లతో అంచనాలు రూపొందించాము. 1,000 ఎకరాలు భూసేకరణ చేయాలి. టీడీపీ ప్రభుత్వంలో భూసేకరణకు రూ.6 కోట్లు డబ్బులు ఇచ్చాము. కానీ ఈ దుర్మార్గులు వచ్చాక మొత్తం ఆపేశారు. పరిస్థితి ఎక్కడి వేసిన గొంగళి అన్నట్టుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### దొంగల్ని ఎలా శిక్షించాలో పురాణాలే చెప్పాయి

ఇక్కడొక దుర్మార్గుడైన ఎమ్మెల్యే పెద్ద తోపు అనుకుంటున్నాడు. సైకో అండగా ఉన్నాడని విర్ర వీగుతున్నాడు. నీ ఆటలు నా దగ్గర కాదని తెలుసుకో. నిన్ను ఎవరూ కాపాడలేరు. నీ అరాచకాలు ఎక్కువయ్యాయి. ప్రజల్ని భయపడితే భయపడతారనుకుంటున్నారు. కర్రతో వస్తే,కర్రతోనే సమాధానం చెప్పండి. రామాయణం, మహాభారతంలో ఇలాంటి దొంగలు, దుర్మార్గుల్ని ఎలా దెబ్బతీయాలో చెప్పారు. ఈ దొంగల ఆరాటమంతా ప్రజల సొమ్ము కొట్టేసి కడుపులు పెంచుకోవడానికేనని రాప్తాదు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అవినీతి సొమ్ము కోసం వాళ్ల ఆరాటమైతే తన ఆరాటం రాష్ట్రం కోసమన్నారు.

### ఆగిపోయిన పేరూరు జలాశయాన్ని పూర్తి చేయడమే ధ్యేయం

పేరూరుకు నీళ్లు రాకుండా చేసే అధికారం ఈ ఎమ్మెల్యేకి ఎవరిచ్చారు? ఏం చెప్పాడు..ఏం చేశాడు? ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, చివరకు అసలు ప్రాజెక్టే లేకుండా చేశాడు. ఈ పుడింగి, కర్ణాటక నుంచి నీళ్లు తెస్తాడంటా! జీడిపల్లి, చెర్లోపల్లి, హంద్రీనీవా పూర్తి చేసిన వాళ్లకు తెలుస్తుంది ప్రాజెక్టులు కట్టడంలోని సాధక బాధకాలు. గాలికి వచ్చినవాళ్లు గాలితోనే పోతారు. రైతాంగానికి అప్పుడే నష్టపరిహారం ఇచ్చి ఉంటే, ఆ సొమ్ము వారు వేరే చోట పెట్టుబడి పెట్టి ఉంటే, దానికి రెట్టింపు సొమ్ము వచ్చేది. టీడీపీ ప్రభుత్వం రాగానే ప్రస్తుత ధరల ప్రకారం నష్ట పరిహారం ఇస్తాం. మరలా పేరూరుకు నీళ్లు తీసుకువచ్చేందుకే నా భగీరథ ప్రయత్నం. మీకు చేతనైతే నాలుగు మంచిపనులు చేయండి. అంతేగానీ పేదల జీవితాలు నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోను. వీళ్లంతా కేటుగాళ్లు, జైలుకు పోయి వచ్చిన వాళ్లకు భయం ఏముంటుంది? మనం పరువు, ప్రతిష్టతో బతికాం కాబట్టి, ఆలోచిస్తున్నాం.

### పోలీసులు ఇప్పటికైనా చట్టపరంగా పని చేయాలి

పోలీసుల్ని చూస్తే బాధేస్తోంది. మీకు అలవెన్సులు కట్ చేసి, మీ తోకలు కత్తిరించారు. అయినా మీరు మాత్రం ఇంకా ఈ తోపుగాళ్ల కోసం పని చేస్తున్నారు. ఇలాంటి అసాంఘిక శక్తులకు తొత్తులుగా మారి పని చేస్తే మీ భవిష్యత్ ఏమవుతుందో ఆలోచించుకోండి. మీరు పెట్టే ప్రతి కేసుని గమనిస్తున్నా. మేం కన్నెర్రచేస్తే, మా తమ్ముళ్లు తిరగబడితే పోలీసులు కూడా ఏం చేయలేరు. నిన్న సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. అనవసరంగా అరెస్ట్ చేసి కేసులు పెట్టడం తప్పని చెప్పింది. పోలీసులూ.. మీకు ఇబ్బంది వస్తే మీ తరుపున పోరాడేది నేనే. అందరూ కాదు..కొందరు పోలీసుల్నే అంటున్నామని చంద్రబాబు అన్నారు.

### ప్రజల నుంచి కాజేసిన వాటిని తిరిగి కక్కిస్తా

మంచిని ప్రోత్సహిస్తా.. చెడుని తుంచేస్తా. అధికారంతో విర్రవీగుతున్న ఈ తోపుగాళ్లందరూ కర్ణాటకలో దాక్కున్నా లాక్కొస్తా. ఇళ్లు కట్టించకుండానే ఈ ఎమ్మెల్యే తోపు రూ.200 కోట్లు కొట్టేశాడు. కబ్జా చేసిన ఆటోనగర్ భూముల్ని తిరిగి లాక్కొని, మరలా ఆటోనగర్ ఏర్పాటు చేస్తాను. ఇసుక, కంకర, భూములు అన్నీ కబ్జాచేస్తున్నాడు. జాతీయ రహదారి సమీపంలోని విలువైన భూముల్ని కాజేశాడు. ఇక్కడే కాదు రాష్ట్రమంతా ఇలానే చేశారు. ప్రతి ఎమ్మెల్యే సామ్రాజ్యాలు స్థాపించి, పందికొక్కుల్లా బలిసిపోయారు. గతంలో ఇల్లు అమ్ముకున్న ఈ ఎమ్మెల్యే ఎంత బలిసిపోయాడు. తోపూ.. నీ ఆస్తి రూ.2వేల కోట్లని ఇక్కడి ప్రజలే చెబుతున్నారు. నీ ఆస్తితో పంచాయితీకి పది మందిని కోటీశ్వరుల్ని చేయొచ్చు. చిల్లర మనిషి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంతమంచిదని చంద్రబాబు అన్నారు.

### సైకోల కోసం ప్రత్యేక జైలు

తీవ్రవాదుల్ని అణచివేసి, ముఠాకోర్లను మట్టుపెట్టి, ఫ్యాక్షనిస్టులను అణచివేసిన పార్టీ తెలుగుదేశం. ఎప్పుడూ ప్రజాస్వామ్య విలువల కోసం పని చేసిన పార్టీ తెలుగు దేశం. సైకోలకు ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలో నాకు తెలుసు. అవసరమైతే ప్రత్యేకంగా ఒక జైలుకట్టి, దానిలో పెడతాను. భయపడటం నా డీఎన్ఏలో లేదు. మాట పడినా దానికి ఇంతకు ఇంత సమాధానం చెబుతాను. అనంతపురంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే తీరతా. గోదావరి నీటితో రాయలసీమను సస్యశ్యామలం చేసేది తెలుగు దేశమేనని చంద్రబాబు స్పష్టం చేశారు.

### సైకిల్ స్పీడ్ పెంచి బుల్లెట్ వేగంగా దూసుకుపోదాం...

మీరు ఎవరి వల్ల నష్టపోతున్నారో ఆలోచించుకోండి. మీ పిల్లల భవిష్యత్ కోసం ఆలోచించండి. కులం, మతం, ఇతర ప్రలోభాలకు లొంగి జీవితాలు నాశనం చేసుకోకండి. మీ పిల్లల సాక్షిగా ఆలోచించుకుంటే, ఎవరేంటో మీకే అర్థమవుతుంది. ఎన్నికల్లో జిల్లాలో 14కు 14స్థానాలు గెలిపించే బాధ్యత మీది, మీ జిల్లాను సస్యశ్యామలం చేసే బాధ్యత నాది. మీరు భయపడవద్దు తమ్ముళ్లు. మీదీ ప్రాణమే.. అవతలివాళ్లదీ ప్రాణమే. మీలో మీరు కుంగిపోకుండా వీరోచితంగా పోరాడండి. మనం చేసేది ధర్మ పోరాటం. సైకిల్ స్పీడ్ పెంచి బుల్లెట్ వేగంతో దూసుకెళ్దాం. మనం వస్తానే ఈ ప్రాజెక్ట్ ప్రారంభించి రైతులకు న్యాయం చేస్తాను. పేరూరు పూర్తి చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత తనదని చంద్రబాబు ఉద్ఘాటించారు.

# జగన్‌రెడ్డి రాజకీయానికి హైకోర్టు బ్రేక్

## అమరావతి ఆర్-5 జోన్‌లో ఇళ్లు కట్టడంపై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

బయటివారి కోసం జగన్ ప్రభుత్వం చేసిన భూముల కేటాయింపు చర్చనీయాంశమని,ఆర్-5 జోన్‌పై అమరావతి రైతులు సుప్రీంకోర్టుకు పోగా ఉన్నత న్యాయస్థానం పేదలకు భూమి పట్టాలు ఇవ్వడానికి మాత్రమే అనుమతించిందని.. దీనివలన ఎటు వంటి తదుపరి హక్కులైనా రాష్ట్ర హైకోర్టు తుది తీర్పుపై మాత్రమే ఆధారపడి వుంటాయని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసిందని ధర్మాసనం వివరించింది. దీని ప్రకా రం ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టటానికి ఎటువంటి అనుమతులు లేవని హైకోర్టు స్పష్టం చేసింది.

సుప్రీం కోర్టు తీర్పుకు భిన్నంగా దాదాపు రూ.2,000 కోట్ల ప్రజా ధనం ఖర్చుచేసి ఇళ్లను నిర్మిస్తే.. తుది తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ఆ దుబారాకు ఎవరు బాధ్యత వహిస్తారని హై కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. ప్రజలసొమ్ము దుర్వినియోగం అవుతుంటే కోర్టు చూస్తూ ఊరుకోబోమని..తమ వైఖరిని ధర్మా సనం తేల్చి చెప్పింది. ఆర్-5జోన్‌లో పేదలకు ఇళ్లను నిర్మించాలనే జగన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్దేశంలోని దొల్లతనాన్ని కూడా న్యాయస్థానం ఎత్తిచూపింది. ప్రభుత్వం నిర్ణయిం చిన ధర మేరకే ఆర్-5 జోన్‌లో పేదల ఇళ్ల కోసం కేటా యించిన భూముల విలువ రూ.345 కోట్లు ఉంటుందని.. దాన్ని ఇంతవరకు సీఆర్‌డీఏకు జగన్ ప్రభుత్వం ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించి రాజధానిలో పేదలకు ఇళ్ల పేరుతో జగన్ ప్రభుత్వ ప్రయత్నంలోని చిత్తశుద్ధి రాహిత్యాన్ని ధర్మాసనం ఎత్తిచూపింది.

### జగన్ రెడ్డి మోసం

అసెంబ్లీ సాక్షిగా అమరావతే రాజధాని అని తరువాత మాటమార్చి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాటకు తెరతీసి గత ఐదేళ్లుగా నవ్యాంధ్రను రాజధాని లేని రాష్ట్రంగా నలుగురిలో ప్రజలను నవ్వులబాటు చేసిన వంచకుడు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. ఈ మూడు రాజధానుల విషయం హైకోర్టుకు పోగా భారత పార్లమెంట్ చేసిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం మూడు రాజధానులు చెల్లవని.. కేవలం అమరావతే రాజధానిగా ఉండాలని న్యాయస్థానం స్పష్టమైన తీర్పునిచ్చింది. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి ఆగడాలకు ఇది హైకోర్టు వేసిన మొదటి బ్రేక్. అయినా.. మోసానికి మరో పేరైన జగన్‌రెడ్డి ఇదిగో వైజాగ్ పోతా.. అదిగో వైజాగ్ పోతున్నానని పలు గడువులు పెట్టి ఆ ప్రాంత ప్రజల ను కూడ పట్టపగలే మోసం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి.

రాజధాని అమరావతిని ఎడారి అని, శ్మశానమని బహిరంగంగా వర్ణిం చి అటువంటి చోట పేదలకు ఇళ్లు కట్టిస్తానంటూ మరో డ్రామాకి తెర తీశాడు ముఖ్యమంత్రి.

పేదల పట్ల నిజ మైన ప్రేమేఉంటే రాజధాని అమరావతి లో పేదల కోసం ఎంతో సుందరంగా గత చంద్రబాబు ప్రభుత్వం నిర్మించిన 5,000కు పైగా టిడ్కో ఇళ్లను ఇప్పటి వరకు పేదలకు ఇవ్వకుండా వాటిని ఎందుకు శిథిలం చేశాడు? శాసన రాజధాని విశాఖపట్నమని..రేపో,మాపో తానక్కడికే పోతున్నానని వల్లెవేసే జగన్ రెడ్డి అక్కడ ప్రత్యేకంగా పేదలకు ఇళ్లు కట్టే పథకాన్ని ఎందుకు చేపట్టలేదు? రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఐదేళ్లలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తామని హామీఇచ్చి లక్ష్య సాధనలో ఘోరంగా విఫలమైన జగన్ రెడ్డి హడావిడిగా అమరావతిలో బయట ప్రాంతాలకు చెందిన 50వేల మందికి నివాసయోగ్యంకాని సెంటు స్థలంలో ఇళ్లంటూ..అన్నీ తెలిసి కూడా ఎందుకు పేదలను వంచనకు గురిచేశాడు?

ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ల నిర్మాణం కేవలం రాజకీయ లబ్ధి కోసం చేపట్టాడని..తన అనాలోచిత,మోసపూరిత ప్రయత్నం కోర్టు పరిశీలనకు నిలబడలేదని తెలిసి వారికి స్థల పట్టాలు, చెల్లని ఇళ్ల పట్టాలు ఇచ్చి.. తానేదో పేదల పక్షపాతిగా చెప్పుకుని.. తన ప్రయత్నానికి ప్రతిపక్షం అడ్డుపడిందని చెప్పి తప్పించుకోవటం జగన్‌రెడ్డి అస లు లక్ష్యమని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పేదలను ఈ విధంగా నిరంతరం మోసానికి గురిచేసే జగన్ రెడ్డికి తగు గుణపాఠం చెప్పవలసింది పేదవారే.

# కోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వానికి బుద్ధిరావట్లేదు: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు తీర్పు వచ్చే వరకు రాజధానిలో ఇళ్లస్థలాలు ఇవ్వడానికి వీల్లేదని చెప్పింది. రైతులు రాజధానికి ఉచితంగా భూములిస్తే, వారిని రోడ్డున పడేసి, ఆ భూముల్ని ఈ దుర్మార్గుడు తనకు నచ్చినట్టు పంచుతానంటున్నాడు.

మన రాజధాని ఏది అని మీ పిల్లలు అడిగితే మీరేం సమాధానం చెబుతారు? ఐదేళ్లు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన మూర్ఖుడు కావాలా? ఇప్పటికైనా ముఖ్యమంత్రికి సిగ్గుంటే, ప్రజలు చెప్పింది వింటాడు. వినకపోతే ఆ ప్రజలే రాజకీయ సమాధి చేస్తారు.

చైతన్యరథం

# గోదావరి నీళ్లు సీమకు ఇవ్వటమే నా జీవితాశయం: చంద్రబాబు

- జగన్ మూర్ఖత్వానికి రాయలసీమ బలి
- కొత్త ప్రాజెక్టుల పేరుతో రూ.600 కోట్లు దోచుకున్న మంత్రి పెద్దిరెడ్డి
- పట్టిసీమ వల్లనే అనంతపురానికి నీరందాయి
- అనంతపురం జిల్లా ప్రాజెక్టులు సందర్శించిన చంద్రబాబు




అనంతపురం:ఒకప్పుడు అనంతపురం అంటే క్లాక్ టవర్ బొమ్మ పెట్టే వాళ్లం. ఇప్పుడు కియా పరిశ్రమ బొమ్మ పెట్టుకుంటున్నాం. ఒక మూర్ఖుడు, ఒక అజ్ఞాని, మతిస్థిమితం లేని వ్యక్తి రాష్ట్రానికి ఎంత చేటు చేస్తాడో అందరూ గ్రహించాలని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీమకు జరిగే అన్యాయానికి అందరూ సాక్షులే... వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాలను అందరూ తెలుసుకోవాలని ఆయన కోరారు.

### పట్టిసీమ వల్లనే అనంతపురానికి నీళ్లందాయి

ఉమ్మడి రాష్ట్రంలో బాగా వెనుకబడిన జిల్లాలు అనంతపురం మహబూబ్ నగర్. అనంతపురానికి నీళ్లు వచ్చాక బాగుపడింది. మహబూబ్ నగర్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. 120 టీఎంసీల గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు తరలించాం. శ్రీశైలంలో మిగిలిన నీటిని హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు అందించాం. అనంతపురానికి ఇప్పుడు వచ్చే నీరు పట్టిసీమ వల్ల వచ్చినవే. ఈ సంవత్సరం వర్షాలు లేకపోయినా ఈ ప్రభుత్వం పట్టిసీమ పంపులు ఆన్ చేయలేదు. హంద్రీనీవా పంపులు ఆన్‌చేయలేదు.శ్రీశైలం నుంచి నీటిని రాయలసీమకు తరలించవచ్చని చెప్పింది ఎన్టీఆర్. గోదావరి నీటిని రాయలసీమకు తీసుకురావచ్చని చెప్పి,చేసి చూపించింది తెలుగుదేశంపార్టీ. సాగు నీటి రంగానికి అధికంగా ఖర్చు చేసింది టీడీపీనే అని చంద్రబాబు వివరించారు.

అనంతపురం జిల్లాలో అతి తక్కువ వర్షపాతం ఉంటుంది. సగటు వర్షపాతం కేవలం 552 మిల్లీమీటర్లు ప్రధాన పంట వేరుశనగ. జిల్లాలో పెన్నా, జయమంగళి, చిత్రావతి, వేదవతి, పాపాగ్ని, మద్దిలేరు నదులు ఉన్నాయి. సాగు మొత్తం కృష్ణా, పెన్నా బేసిన్ పైనే ఆధారపడి ఉంది. మొత్తం భూమి 47.20 లక్షల ఎకరాలైతే, సాగుభూమి 11.79 లక్షల ఎకరాలు. నీటి సదుపాయం ఉన్నది కేవలం 1.39 లక్షల ఎకరాలకే. అదే మొత్తం భూమికి నీరు అందితే ఉమ్మడి అనంతపురం హార్టీకల్చర్ హబ్‌గా మారుతుందని చంద్రబాబు తెలిపారు. అనంతపురం జిల్లాలో అప్పర్ పెన్నా ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ప్రాజె క్టులవారీగా జగన్ హయాంలో జరిగిన విధ్వంసాన్ని చంద్రబాబు వివరించారు.

### హంద్రీనీవాలో అంతర్భాగమైన మారాల రిజర్వాయర్ :

మొత్తం ఆయకట్టు 18వేల ఎకరాలు. తాగునీరు అందించవచ్చు.టీడీపీ ప్రభుత్వం రూ. 89.22కోట్లతో మొత్తం ప్రాజెక్ట్ పూర్తిచేసింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క కాలువ తీయలేదు. రిజర్వాయర్లో నీళ్లున్నాయి.. కానీ రైతులకు అందించలేదు.

### చెర్లోపల్లి రిజర్వాయర్

మొత్తం ఆయకట్టు 5,500ఎకరాలు. 29-01-2019న టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది. హెచ్.ఎన్.ఎస్.ఎస్ ప్రధాన కాలువ నుంచి వెళ్లే పుంగనూరు ఉప కాలువ 23కిలోమీటర్ల వద్ద 1.60 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టబడింది. రూ.88 కోట్లు ఖర్చుపెట్టి, టీడీపీ ప్రభుత్వం నిర్మించింది. వైసీపీ వచ్చాక రిజర్వాయర్ నిర్వహణను గాలికి వదిలేసి, టీడీపీ వేసిన శిలాఫలకాలు ధ్వంసం చేసింది.

### మడకశిర బ్రాంచ్ కెనాల్ :

మొత్తం ఆయకట్టు 10వేల ఎకరాలు. 32,772 ఎకరాల స్థిరీకరణ. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువనుంచి 173 కిలోమీటర్ల పొడవుగల కాలువద్వారా 5 టీఎంసీల నీటిని 265 చెరువులకు పంపవచ్చు.దీనివల్ల హిందుపూరం,మడక శిర నియోజకవర్గాల్లో 10మండలాలకు కలుగుతుంది. రూ.805కోట్లు ఖర్చుపెట్టి, టీడీపీ ప్రభుత్వం దాదాపుగా పనులుపూర్తి చేసింది. వైసీపీ వచ్చాక గత నాలుగేళ్లుగా ఒక్క అడుగుపని జరగలేదు.చివరకు పూడిక తీయకుండా వదిలేశారు. పూడికతీతకు రూ. 89 కోట్లు ఖర్చు పెట్టి ఉంటే, 265 చెరువులకు నీళ్లు అందేవి.

### గొల్లపల్లి రిజర్వాయర్:

మొత్తం ఆయకట్టు 4,000 ఎకరాలు. మడకశిర బ్రాంచ్ కెనాల్ పై గొల్లపల్లి వద్ద నిర్మించిన జలాశయం.నీటినిల్వ సామర్థ్యం 1.61 టీఎంసీలు. టీడీపీ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసింది.దీనివల్లే కియా మోటార్స్ వచ్చింది. 6నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిచేసి,కియా పరిశ్రమ వచ్చేలా చేశాం. కియా పరిశ్రమకు నీరు అందించడంతోపాటు,హిందూపురం, మడకశిర పట్టణాలకు తాగునీరు అందించాం.

### హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్ :

మొత్తం ఆయకట్టు 3.45 లక్షల ఎకరాలు. టీడీపీ హయాంలో రూ.4,182కోట్లు ఖర్చు పెట్టాం.వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.515 కోట్లు వెచ్చించింది. టీడీపీ హయాంలో రూ.1030 కోట్లతో ప్రధాన కాలువపనులు 50 శాతం పైగా పూర్తిచేశాం. హంద్రీనీవా నుంచి జీడిపల్లికి నీళ్లు తరలించే ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 10వేల క్యూసెక్కులకు పెంచుతామన్న హామీని జగన్ విస్మరించాడు.రూ.6,182కోట్లకు జీవో ఇచ్చి,టెండర్లు పిలవకుండా పనులు గాలికి వదిలేశాడు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయేలా చేశాడు.

### అనంతపురం జిల్లా సూక్ష్మసహకార సేద్యం:

రూ.890.60 కోట్లతో జిల్లాలో సహకార సూక్ష్మ సేద్యాన్ని ప్రారంభించాం. సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి మైక్రో ఇరిగేషన్‌కు టీడీపీ ప్రభుత్వం ఆర్థికసాయం చేసింది. 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పద్ధతిని ప్రోత్సహించాం. మిడ్ పెన్నార్, పీఏబీ ఆర్, జీడిపల్లి రిజర్వాయర్ల ద్వారా 50వేల ఎకరాలకు 2 టీఎంసీల నీటిని డ్రిప్ ఇరిగేషన్ కోసం సరఫరా చేయాలని భావించాం. ఇది పూర్తయి ఉంటే, జిల్లా రైతాంగానికి ఇబ్బందే ఉండేదికాదు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మొత్తం ప్రాజెక్ట్‌నే పక్కన పెట్టేసిందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఉరవకొండ బిందుసేద్యం :

ఇది కూడా సూక్ష్మసహకార సేద్యంలో అంతర్భాగం. దీనికి కావాల్సిన నీరు 1.90 టీఎంసీలు. 23 గ్రామాలకు లబ్ధికలిగే ప్రాజెక్ట్‌కి టీడీపీ హయాంలో రూ.100 కోట్లు ఖర్చు పెట్టాం. వైసీపీ వచ్చాక టీడీపీ ప్రభుత్వం సమకూర్చిన బిందుసేద్యం పరికరాలు, పైపుల్ని గుట్టలుగా పడేసి, పనికిరాకుండా చేసింది.

### గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం :

గోదావరి నీరు కృష్ణానది మీదుగా బనకచర్లకు తీసుకొచ్చేలా ప్రణాళికలు వేశాం. ముచ్చుమర్రి నుంచి కే.సీ.కెనాల్ మీదుగా బనకచర్లకు అక్కడినుంచి హంద్రీనీవాకు, అక్కడి నుంచి పైకి తీసుకెళ్తే తెలుగుగంగకు, కిందికి తీసుకెళ్తే గాలేరు-నగరికి వెళ్తాయి.

రాయలసీమకు గుండెకాయ బనకచర్ల ప్రాజెక్ట్. పట్టిసీమ కాకుండా గోదావరి నీరు నేరుగా వైకుంఠపురం బ్యారేజ్ నుంచి నాగార్జున సాగర్ ప్రధాన కుడికాలువకు తీసుకెళ్లడం ద్వారా 130 టీఎంసీలు, చింతలపూడి లిఫ్ట్ ద్వారా 30 టీఎంసీలు, పట్టిసీమ నుంచి 120 టీఎంసీలు కలిపి, మొత్తంగా 280 టీఎంసీల నీరు శ్రీశైలం నుంచి నేరుగా రాయలసీమకు తరలించే అవకాశముంది. నేను ప్రారంభించిన వైకుంఠపురం బ్యారేజ్ పనులు ఆపేశారు. దాంతో అనుకున్నది నెరవేరక సీమకు అన్యాయం జరిగిందని చంద్రబాబు తెలిపారు.

### భవిష్యత్ ఆలోచన

నాగార్జునసాగర్ సమీపంలోని బొల్లాపల్లికి గోదావరి నీటిని తరలించి, అక్కడొక రిజర్వాయర్ కట్టి, నేరుగా ఆ నీటిని నల్లమల అటవీప్రాంతం నుంచి బనకచర్లకు తీసుకురావచ్చు. గోదావరి నీరు రాయలసీమకు వస్తే ఒక్క ఎకరా ఎండదు. గోదావరి నీళ్లు సీమకు తరలించడమే నా జీవితాశయం. ఇది జరిగితే నిజంగా రాయలసీమ రతనాలసీమ అవుతుంది.

### మంత్రి పెద్దిరెడ్డికి దోచిపెట్టడానికే..

జగన్‌రెడ్డి వచ్చాక సాగునీటి ప్రాజెక్టుల ముసుగులో కొత్తతరహా దోపిడీకి తెరలేపాడు. గతంలో ప్రారంభించిన పనులు, నిర్మాణంలోని ప్రాజెక్టుల్ని కాదని, రాయలసీమ కరువు నివారణప్రాజెక్టుల పేరుతో రూ.12 వేల కోట్లతో 10 ప్రాజెక్టుల్ని ప్రారంభిస్తున్నామని హడావిడి చేశాడు. గండికోట నుంచి టీడీపీ హయాంలోనే పులివెందులకు నీళ్లు ఇచ్చాం. దీనిలో భాగంగా రూ.3556 కోట్లు ఖర్చుపెట్టి పను చేస్తున్నట్టు నమ్మించారు. ఎక్కడా ఏమీ జరగలేదు. రూ.10కోట్లతో తూతూ మంత్రంగా పనులుచేసి వదిలేశారు. అదలాఉంటే, మరో రూ.5,036కోట్లతో మంత్రి పెద్దిరెడ్డికి పనులు అప్పగించాడు. నీళ్లులేని ప్రాజెక్టులో పనులకోసం రూ.5036కోట్లు ఖర్చు చేయడం కేవలం పెద్దిరెడ్డికి దోచిపెట్టడానికే. హంద్రీనీవాను కుప్పం, చిత్తూరు వరకు నిర్మాణంలో ఉన్న కాలువ పనులు ముందుకు తీసుకెళ్లకుండా, మరోకాలువ తవ్వడంకోసం ఇలా ప్రజల సొమ్ముని దోచేస్తారా? దీనికి సంబంధించి ఇప్పటికే పెద్దిరెడ్డికి రూ.600 కోట్లు దోచిపెట్టారు. ఇతర కాంట్రాక్టర్లు ఎవరికీ రూపాయిఇవ్వలేదు. శ్రీశైలం వద్ద రాయలసీమ లిఫ్ట్ అని పెట్టి, దానికి రూ.900 కోట్లు కట్టబెట్టేశారు. ఈ విధంగా అడ్డగోలుగా దోచేసే ప్రతిపనికి భవిష్యత్ లో మూల్యం చెల్లించుకుంటారని చంద్రబాబు హెచ్చరించారు.

### కియాపై జగన్ పిట్టకథలు:

కియా మోటార్స్ తయారుచేసే కారు దేశంలోనే మోస్ట్ పాపులర్ కార్‌గా నిలిచింది.అంతగొప్ప పరిశ్రమరావడం వల్ల అనంతపురం జిల్లా రూపురేఖలు మారిపోయాయి. దీనిపై ఈ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఏం చెప్పాడు? రాజశేఖర్‌రెడ్డికి కలవస్తే రాష్ట్రానికి కియా వచ్చిందని. ఇలాంటి కట్టుకథలు.. పిట్టకథలతో ఎన్నాళ్లు ప్రజల్ని నమ్మిస్తారు? వైసీపీ ఎంపీ కియా యాజమాన్యాన్ని ఎలా బెదిరించాడో అందరం చూశాం. మోడల్ ఆఫ్ డెవలప్ మెంట్ కు నిలువెత్తు నిదర్శనం కియా. అలాంటి ప్రాజెక్ట్‌ను డబ్బులకోసం బెదిరిస్తారా?

గోదావరి నీటిని బనకచర్లకు తీసుకొచ్చి,రాయలసీమను సస్యశ్యామలం చేయడమే నా జీవితాశయం.. చేసి చూపిస్తాను. రాయలసీమకు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలతోపాటు పోర్టుల్ని అనుసంధానిస్తే, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు పుంజుకుంటాయని చంద్రబాబు వివరించారు.







# ఎవరు అడ్డొచ్చినా ముందుకే.. వెనకడుగు లేదు: చంద్రబాబు

- సొంతచెల్లికి వెన్నుపోటు పొడిచిన సైకో జగన్
- బ్రో సినిమాపై ఢిల్లీకి వెళ్లడం కాదు రాంబాబు.. చేతనైతే పోలవరంపై వెళ్లు
- ప్రతి ఒక్కరూ మీ పిల్లల భవిష్యత్‌ను తలుచుకొని ఓటేయండి
- కదిరి రోడ్‌షోకు పోటెత్తిన జనం



కదిరి: కదిరి అదిరిపోయింది.. కదిరి దద్దరిల్లితే వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.. కదిరిలో నా తమ్ముళ్ల ఉత్సాహం చూస్తుంటే,సంతోషంగా ఉంది.. నవ యువత కదం తొక్కింది.. నేను పని చేసేది నవ యువత కోసమేనని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నా రు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరిలో భాగంగా అనంతపురం జిల్లా కదిరి పట్టణంలో గురువారం రాత్రి జరిగిన బహిరంగసభలో చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాశనంచేసిన సైకో జగన్ రెడ్డికి పరిపాలించే అర్హత లేదన్నారు. ఈ నాలు గేళ్లలో వీళ్లు ఒక్కపరిశ్రమ తెచ్చారా.. ఒక్క ఎకరాకు నీరిచ్చారా? వీళ్లా మనల్ని మాట్లా డేది? ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి, బంగాళాఖాతంలో పడేయాలి. అంబోతు రాంబాబు రంకెలేస్తు న్నాడు. బ్రో సినిమాపై ఢిల్లీ కెళ్లడం కాదు రాంబాబు, పోలవరంకోసం ఢిల్లీ వెళ్లు. రాయలసీమ ప్రాజెక్టులకోసం వెళ్లు. రాత్రిం బవళ్లు కష్టపడి 72శాతం నిర్మించిన పోల వరం ప్రాజెక్టుని గోదావరిలో ముంచేసిన వీళ్లు నన్ను విమర్శిస్తున్నారు. ఈ దుర్మార్గు లు వచ్చాక పోలవరం ఏమవుతుందో తెలి యని పరిస్థితి. డయాఫ్రమ్ వాల్, కాపర్ డ్యామ్, గైడ్ బండ్ సహా అన్నీపోయాయి. ఈ దుర్మార్గులు చేసిన పాపం రాష్ట్రద్రో హం, తెలుగుజాతికి తీరని అన్యాయం. పోలవరం పూర్తిచేసే బాధ్యత నాది. పైన వర్షాలు పడలేదు.. మరోపక్క కర్నాటకలో ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నారు. తుంగభద్ర పై కొత్త ప్రాజెక్టులు కడుతున్నారు. ఇలాంటి సందర్భంలో గోదావరి నీరు రాకపోతే, రాయలసీమ ఎడారి అవుతుంది.

### యువతే నా శక్తి

మీరు నా ఆస్తి, ఈ యువతే నా శక్తి. మిమ్మల్ని ఉపయోగించి రాష్ట్ర రూపురేఖలు మారుస్తాను. ఇక్కడున్న తమ్ముళ్లూ మీరం దరికీ ఉద్యోగం, ఉపాధి కల్పించే బాధ్యత నాది. డీఎస్సీ పెట్టాడా ... జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా ఈ ముఖ్యమంత్రి. పరిశ్రమలు తీసుకొచ్చాడా? జాబు రావాలంటే బాబుతోనే సాధ్యం. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే యువతకు 20లక్షల ఉద్యోగాలిస్తాం. అనంతపు రానికి అగ్రోప్రాసెసింగ్ యూనిట్లు, పరిశ్రమలు తీసుకొచ్చి జిల్లా యువతకు ఉపాధి కల్పిస్తాను. రాష్ట్ర యువత శక్తి నాకు తెలుసు. ఈ రాష్ట్రాన్ని సంపన్న రాష్ట్రంగా మార్చే బాధ్యత నాది. వ్యవసాయం బాగుపడాలి. అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరం వర్షాలు లేక, వర్షాధార పంటలు వే యలేదు. హంద్రీనీవా పూర్తిచేసి, ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం. గాండ్లపెంట మండలంలో లిఫ్ట్ పెట్టి, చెర్లోపల్లి రిజర్వాయర్ ద్వారా కదిరి పట్టణానికి తాగునీరు అందిస్తా. నీళ్లుంటే ఈ జిల్లా రైతులు సిరులు పండిస్తారనే నమ్మకం నాకుంది. రోజంతా కష్టపడి సాయంత్రం ఒక పెగ్ వేసే మందుబాబుల బలహీనతను ఈ సైకో పట్టేశాడు. ఏంచేసినా, ఏ మద్యం అమ్మినా తాగుతారులే అని కల్తీమద్యం అమ్ముతున్నాడు. దాన్ని అధికధరకు అమ్ముతూ, నగదు విక్రయాలు మాత్రమే జరుపుతూ, ఆ సొమ్మంతా తాడేపల్లి కొంపకు చేరుస్తున్నాడు. సైకో జగన్ పుణ్యమా అని మందు బాబులు బాగా ఇబ్బంది పడుతున్నారు. కుటుంబాలు నాశనం చేస్తున్న ఈ సైకో మద్యం వ్యాపారం గురించి ఒక్కొక్కరు వంద మందికి చెప్పాలి.

కదిరిలో ఇసుక దొరుకుతుందా? మీ ఊరిలో ఇసుక బెంగుళూరు, హైదరాబాద్ లో అమ్ముతున్నారు. బెంగుళూరులో తయారయ్యే నాసిరకం మద్యం మీ ఊళ్లో అమ్ముతున్నారు. ఈ మద్యం అమ్మకాల వెనకున్నది ఇక్కడి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి కాదా? ఇక్కడొక సిద్ధారెడ్డి..అక్కడొక పెద్దారెడ్డి. వీళ్లు అసలు మనుషులేనా? ఇసుక తినే వీళ్లను మనుషులంటారా? కర్ణాటక మద్యం అమ్మే వారిని ఆ మద్యంలోనే ముంచేయాలి. బట్టలిప్పి జనంలో తిప్పాలి. మట్కాలో.. మట్టిలో డబ్బులు కావాలా మీకు? అడిగేవారు లేరని అరాచకాలు చేస్తారా? ఒళ్లు దగ్గర పెట్టుకోండి.. మీ రోజులు దగ్గరపడ్డాయి. మీకు ఎక్స్‌పైరీ డేట్ దగ్గరపడింది. ప్రజలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు. ఎవరైనా మీ జోలికివస్తే, నన్ను తలుచుకొని ముందుకెళ్లండి . వైసీపీ నేతలు కర్రలతో వస్తే, ఆ కర్రలతోనే వాళ్లకు బుద్ధిచెప్పండి. ఆడబిడ్డలకు రక్షణగా నిలవండి..రాష్ట్రాన్ని కాపాడండి. సిద్ధారెడ్డి మాయలన్నీ నాకుతెలుసు. మీరెంత మాయలఫకీర్లో తెలుసు. సోలార్ పార్క్ నేను తీసుకొస్తే, ఈ సిద్ధారెడ్డి దానిలో మామూళ్లు దండుకుంటున్నాడు. నిన్న పులివెందులకు వెళ్లాను. పులివెందులలో వివేకాను ఎవరుచంపారని అడిగాను. మాకెందుకు తెలియదు అంటూ..అందరూ ఒకటే మాటచెప్పారు. సిగ్గు లేని ఈ ఎంపీ, సైకో జగన్ కుటుంబం కలిసి తండ్రితర్వాత తండ్రిలాంటి వ్యక్తిని గొడ్డలి వేటుకు గురిచేశారు. సునీత అడిగేదానికి సమాధానం చెప్పమంటే నోరెత్తరు. బాబాయ్‌ని చంపినవాళ్లు... మళ్లీ వస్తే రాష్ట్రం ఏమవుతుందో ఆలోచించుకోండి. మరలా ఓటేస్తే అందరికీ గొడ్డలి వేటే. దాన్ని భరించే స్థితిలో ఉన్నారా మీరు? సైకో జగన్ విశ్వసనీయతం గురి చి మాట్లాడుతున్నాడు. నీ చెల్లి షర్మిల చెబుతోంది నీ విశ్వసనీయత ఏమిటో? రాజశేఖర్ రెడ్డి ఆస్తిలో జగన్‌కు, షర్మిలకు సమానవాటా ఉందా..లేదా? ఆమెకు ఇవ్వాల్సింది ఇచ్చావా జగన్? వైసీపీ నేతలారా మీరేం సమాధానం చెబుతారు? పాపం అమాయకురాలు జగనన్న వదిలిన బాణమని పాదయాత్ర చేసింది. ఇప్పుడు దారితప్పిన బాణంగా మారింది. ఎక్కడికి వెళ్లింది. ఎంపీ సీటు ఇస్తానని చెప్పి చెల్లికి వెన్నుపోటు పొడిచిన నువ్వు నా గురించి మాట్లాడతావా జగన్? చనిపోయేవరకు నేను కొదమసింహాన్నే. నా జోలికి వచ్చినవాడు ఎవడూ లేడు. నాది ధర్మయుద్ధం. ధర్మాన్ని కాపాడటమే నా లక్ష్యం. ధర్మాన్ని మనం కాపాడితే, అ ధర్మమే మనల్ని కాపాడుతుంది. ధర్మరక్షణ కోసం ఒక అడుగు వెనక్కు వేసినా పరవాలేదని స్వయంగా దేవుళ్లే చెప్పారు. తెలుగుదేశం జెండా ఎప్పుడూ రెపరెపలాడాలి.

### కేసులుపెట్టే వారి లెక్కలన్నీ రాస్తున్నా

తమ్ముళ్లూ మీపై కేసులుపెట్టే వారి లెక్కలన్నీ రాస్తున్నా. అధికారంలోకి వస్తూనే ట్రిబ్యునల్ వేస్తాను. తప్పుచేసిన వారిని శిక్షిస్తాను. రాజకీయ ఒత్తిళ్లతో ఇష్టాను సారం పనిచేసేవారిని వదిలిపెట్టను. ప్రభు త్వంపై తిరుగుబాటు చేయండి. ప్రభుత్వం తీసేసే పథకాల గురించి ఆలోచించకండి. మనప్రభుత్వం రాగానే తీసేసినవాటికి రెండింతలు అందిస్తాను.

గతంలో మనప్రభుత్వం ముస్లింసమాజానికి ఏంచేసిందో కదిరి పట్టణంలోని ముస్లిం సోదరులే చెప్పాలి. 10 లక్షల కుటుంబాలకు రంజాన్ తోఫా అందించాం. దుల్హన్ పథకం ఏమైంది తమ్ముళ్లూ? పేద ఆడబిడ్డ పెళ్లిచేసుకుంటే దుల్హన్ ఇవ్వ కుండా పదోతరగతి చదివితేనే ఇస్తామంటారా? మంత్రులకు ఎలాంటి అర్హతలు లేకుపోయినా పరవాలేదు. ముస్లిం ఆడబిడ్డలకు మాత్రం పదోతరగతి నిబంధన. ఇమామ్‌లు, మౌజన్‌లకు గతంలో మనమే నెలనెలా అర్థికసహాయం చేశాం. అదేమాదిరి, అధికారంలోకి రాగానే వారికి ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం.

మన ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెరగవు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తేనే పరిశ్రమలు పెట్టుబడులు వస్తాయి. దేవుడు ఇచ్చిన గాలి, ఎండ, నీరుతోనే విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు.

### కందికుంట ప్రసాద్‌ను గెలిపించాల్సిన బాధ్యత మీదే

కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో టీడీపీ తరపున కందికుంట ప్రసాద్‌ను గెలిపించాల్సిన బాధ్యత మీదే. మీరు ఓటేసేటప్పుడు పిల్లల భవిష్యత్ కోసం ఆలోచించి, వారి సాక్షిగా ఓటేయండి. డబ్బులిస్తారనో.. కులం.. మతమనో.. బంధువులనో ఓటేస్తే మీ పిల్లల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టిన వారు అవుతారు. 6 నెలలు మీరు కష్టపడండి. మీజీవితాలు ఎందుకు బాగుపడవో.. రాష్ట్రం ఎందుకు అభివృద్ధి చెందదో నేను చూస్తాను.

### తప్పులు చేసే వాలంటీర్లను వదిలిపెట్టను

ప్రజలకు హానిచేసే వాలంటీర్లను, రాజకీయాలు చేసేవారిని వదిలిపెట్టనని చంద్రబాబు హెచ్చరించారు. మీ ఇళ్లల్లో విబేధాలు ఉంటే వీళ్లకెందుకు తమ్ముళ్లు? భార్యాభర్తల మధ్య గొడవలుంటే మీ కెందుకు? వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ప్రజల్ని బ్లాక్‌మెయిల్ చేయాలనుకుంటున్నారా? వేలిముద్రలు వేయించుకొని మీ భూముల్ని వారిపేర్లతో మార్చుకుంటున్నారు. ఒక దుర్మార్గుడి చేతిలో టెక్నాలజీ ఉంటే చాలా ఘోరమైన సమస్యలు వస్తాయి. రాష్ట్రంలోకి ఓట్లదొంగలు వచ్చారు. మీ ఓట్లు ఉన్నాయో లేదో చూసుకోండి. ప్రతి ఓటుకోసం ఎలా పనిచేయాలో ఆలోచిస్తూ పోరాడుతున్నాం. నాది ధర్మయుద్ధం. ఎవడు అడ్డువచ్చినా ముందుకు పోవడమేగానీ, వెనకడుగు వేయను. తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని కదిరిలో మా తమ్ముళ్ల ఉత్సాహం చూస్తే అర్థమవుతోంది. మీ అభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటాను. అనుకున్నవన్నీ చేసి, మీ హృదయాల్లో స్థానం సంపాదించుకోవాలన్నదే నా కోరిక అని చంద్రబాబు అన్నారు. పోలీసులు ఎక్కడున్నారో సత్యసాయి జిల్లా ఎస్పీ సమాధానం చెప్పాలి. బహిరంగ సభకు వచ్చినవారిని నియంత్రించాల్సిన పోలీసులు, సిద్ధారెడ్డికి ఊడిగం చేస్తున్నారు. పోలీసులకు కూడా అన్యాయం చేసిన వ్యక్తి జగన్ ఒక్కడే. వారికి సరిగా జీతాలు లేవు.. టీఏ డీఏలు లేవు. అలవెన్సులు కట్ చేశారని చంద్రబాబు అన్నారు.

---

ప్రపంచంలోని ఏ సంస్థతో అయినా

## ఇంటి నుంచే పని చేసే విధానం తెస్తా

కదిరి: నిరుద్యోగ యువత ఇక్కడ ఇంటి నుంచే ప్రపంచంలో ఏ ప్రాంతంలోని సంస్థతోనైనా పనిచేసే విధానం తెస్తానని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. అనంతపురం జిల్లా కదిరిలో గురువారం రాత్రి జరిగిన రోడ్‌షోలో చంద్రబాబు మాట్లాడుతూ కరోనా వేళ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం అందరికీ అలవాటైందన్నారు. ప్రపంచంలోని ఏ సంస్థతో అయినా ఇంటి నుంచే చేసే విధానం తెస్తా. మండలానికి 2 చోట్ల వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. 10 రోజులు వర్క్‌స్టేషన్, 20 రోజులు ఇంటి నుంచి చేసే విధానం తెస్తానని చంద్రబాబు చెప్పారు.



# కరువు సీమలో కియా పరిశ్రమను ఊహించారా?

## జగన్ ప్రభుత్వానికి చంద్రబాబు సెల్ఫీ ఛాలెంజ్




అనంతపురం: టీడీపీ హయాంలో వచ్చిన కియా కార్ల పరిశ్రమ వద్ద సెల్ఫీ తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఛాలెంజ్ విసిరారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాకు వచ్చిన చంద్రబాబు గురువారం పెనుగొండ వద్ద కియా పరిశ్రమ వద్ద సెల్ఫీ దిగి వైసీపీ ప్రభుత్వం అనంతపురం జిల్లాకు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని, పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్నో చెప్పాలంటూ సవాల్ విసిరారు. టీడీపీ హయాంలో యుద్ధప్రాతిపదికన ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి గొల్లపల్లి ప్రాజెక్ట్ నుంచి కియా కార్ల పరిశ్రమ అవసరాలకు నీటి సరఫరా చేశామన్నారు. రికార్డ్ సమయంలో దాదాపు రూ.13వేల కోట్ల పెట్టుబడులతో కియా పరిశ్రమ ఏర్పాటై, కార్ల ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. కియా పరిశ్రమ ఇటీవల 10 లక్షల కార్ల ఉత్పత్తి పూర్తి చేసుకున్నదన్నారు. కియా కార్ల అమ్మకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటికి వివిధ పన్నుల ద్వారా రూ.56 వేల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. భావితరాలకు ఏంకావాలో ఆలోచించడం తన విధానమైతే, విధ్వంసం చేయడమే జగన్ విధానమన్నారు. కియా ప్రపంచమనే మరో ప్రపంచం సృష్టించి, రాయలేలిన సీమలో సిరులు పండేలా చేశాను కియాపరిశ్రమతో 13వేల మందికి ప్రత్యక్షంగా, 50వేల మందికి పరోక్షంగా ఉపాధి లభించింది. రూ.12,800 కోట్లతో వచ్చిన పరిశ్రమతో రూ.56 వేల కోట్ల జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వచ్చింది. బట్టలిప్పి తిరిగే ఎంపీలను శాశ్వతంగా పంపాల్సిన చోటకు పంపాల్సిందేన్నారు. జగన్ వచ్చాక జాకీ, కియా అనుబంధ పరిశ్రమలు, ఎయిర్ బస్, నేసర్, భెల్, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు తరలిపోయాయి.

కియా పర్రిశ్రమ వద్ద జగన్ రెడ్డికి సెల్ఫీ ఛాలెంజ్ విసురుతున్నానన్నారు. తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రలు పోటీపడితే, వాటిని కాదని కియాను ఇక్కడకు తీసుకొచ్చాను. దక్షిణకొరియాకు వెళ్లి సంస్థ ప్రతినిధులతో మాట్లాడాను. మీ అంచనాలను మించి నా పనితీరు ఉంటుందని చెప్పి, వారిని ఒప్పించాను. నేడు 10 లక్షల కార్ల ఉత్పత్తితో పరిశ్రమ దూసుకుపోతోంది. మొన్ననే కియా ఉద్యోగులు బాలయ్య పాటకు స్టెప్పులేసి సంబరాలు చేసుకున్నారు. కియా రాకతో 13వేల మందికి ప్రత్యక్షంగా, 50వేల మందికి పరోక్షంగా ఉపాధి లభించింది. ఈ ప్రాంతమంతా అభివృద్ధికి దిక్సూచిగా నిలిచింది. భూముల విలువ పెరిగింది. హంగేరి నుంచి వచ్చి ఇక్కడ పని చేస్తున్నారు. పరోక్షంగా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటానికి కియా దోహదపడింది. నేను తెచ్చిన కియా లాంటి ఒక్క పరిశ్రమనైనా తెచ్చే దమ్ముందా జగన్ అని కియా పరిశ్రమ ముందు సెల్ఫీ తీసుకొని ఛాలెంజ్ విసిరారు.

### నేను పరిశ్రమలు తెస్తే జగన్ వాటిని తరిమేశారు

వైసీపీ ప్రభుత్వం వచ్చాక అనంతపురానికి ఒక్క ప్రాజెక్ట్, ఒక్క పరిశ్రమ వచ్చాయా? రావడం కాదు... ఉన్నవి పోయాయి. కియాపరిశ్రమ అనుబంధ పరిశ్రమలు వచ్చి ఉంటే, ఇక్కడినుంచి బెంగుళూరు వరకు ఇండస్ట్రియల్ హబ్‌గా మారేది. జాకీ పరిశ్రమ పారిపోయిందా... లేదా? ఎయిర్ బస్, నేసర్, భెల్, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా వెళ్లిపోయాయి. ఇక్కడొక గ్రేట్ ఎంపీ ఉన్నాడు. అయన్ని చూస్తే ఎప్పుడు బట్టలిప్పి రోడ్డు పైకి వస్తాడోనని నాకే భయమేస్తోంది. బట్టలిప్పి సరసాలాడే నీచులంతా ఎంపీలు. ఇలాంటివాళ్లను చూస్తుంటే బాధ అనిపించడంలేదా? కియా వాళ్లను బెదిరించి కథ తేలుస్తాను అంటాడు. ప్రజలందరూ అనుకుంటే, ఇలాంటి ఎంపీ బట్టలిప్పి, శాశ్వతంగా పంపాల్సిన చోటకు పంపుతారు.

# రాష్ట్ర రాజకీయాన్ని కుదిపేసిన చంద్రబాబు పులివెందుల పర్యటన

- జన ప్రభంజనం సంకేతంపై అన్ని పార్టీల్లో విస్తృత చర్చలు
- కలవరపాటులో జగన్‌రెడ్డి శిబిరం
- కనీసం పులివెందుల అయినా దక్కుతుందా అని ఆందోళన
- వైనాట్ 175 నినాదం గాలిలో కలిసిపోయిందంటున్న వైసీపీ నేతలు
- సంభ్రమాశ్చర్యాలలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు
- పులివెందులలో కూడా గెలవాలని పట్టుదల
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పులివెందులలో బుదవారం జరిపిన పర్యటన రాష్ట్ర రాజకీయాలను ఒక ఊపు ఊపిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నేల ఈనిందా అన్నట్లు.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో ప్రజలు రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకు పూలమాలలు, హర్షాతిరేకాలతో తమ మద్దతు తెలిపి సృష్టించిన ప్రభంజనం రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నింటిని షేక్ చేసిందన్నారు. పులివెందులలో చంద్రబాబుకు వచ్చిన స్పందన ఎవరు ఊహించలేనిది. ఈ ప్రజా ప్రభంజనం రాష్ట్రంలో జరగనున్న రాజకీయ పరిణామాలకు ముందస్తు సంకేతం. జగన్ రెడ్డి సొంత గడ్డపైనే చంద్రబాబు సృష్టించిన ప్రజా ప్రభంజనానికి కారణాలను తెలుసుకోవటం అవసరం. దశాబ్దాలుగా మౌనంగా ఉండిన పులివెందుల ప్రజలు, మూగబోయిన వారి గొంతుకలు ఒక్కసారిగా సంకెళ్లు తెంచుకుని చంద్రబాబుకు మద్దతుగా బయటికి రావటం సామాన్య విషయం కాదు. విప్లవ సమానమైన ఈ పరిణామాన్ని సరిగా అర్థం చేసుకోవాలని అచ్చెన్నాయుడు అన్నారు.

తరతరాలుగా అణచివేతకు గురైనవారు ఒక్కసారిగా తిరగబడాలనుకుంటే దానికి అనువైన వాతావరణం, అణచివేత నుంచి తమను విముక్తి కల్పించగలదన్న బలమైన నాయకుడు ఉండాలని చరిత్ర పాఠాలు చెబుతున్నాయి. అటువంటి తరుణం, అట్టి నాయకుడు కనిపించడంతోటే పులివెందుల ప్రజలు సంకెళ్లను తెంచుకుని బుధవారంనాడు చంద్రబాబు పర్యటన సందర్భంగా బయటికొచ్చారన్నారు.

### పులివెందుల చరిత్ర

60 సంవత్సరాల క్రితం హింసాత్మక రీతిలో వైఎస్ రాజారెడ్డి తెరపైకి వచ్చినప్పటి నుంచి పులివెందుల ప్రాంతం అరాచకాలకు, అక్రమాలకు, అణచివేతలకు అడ్డాగా మారింది. ఆయన పెత్తందారీ, అహంకార ధోరణులను ప్రశ్నించినవారు అడ్రస్ లేకుండా పోయారు. దేశ వ్యాప్తంగా అంబేద్కర్ రచిత రాజ్యాంగం ఆధారంగా పాలన సాగుతుంటే.. పులివెందులలో మాత్రం రాజారెడ్డి చెప్పిందే వేదం. ఆయన మాటే రాజ్యాంగం. అప్పటినుంచి పులివెందుల నియోజకవర్గంలో ఎక్కువ శాతం ప్రజలు ఓట్లు వేయటమే మరచిపోయారు. ఎందుకంటే వారిని బూత్ ల వద్దకు కనీసం రానివ్వరు. ప్రశ్నించే గొంతులు మూగబోయాయి. ఎందుకంటే అట్టివారు దారుణంగా అణచివేయబడ్డారు. వేలాదిమంది తమ ఆస్తులు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఎందుకంటే.. రాజారెడ్డి కుటుంబ సభ్యుల కన్ను పడిందంటే ఎంతటివారైనా బికారులవ్వాల్సిందే. క్లుప్తంగా.. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ప్రసాదించిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు పులివెందులలో మచ్చుకకైనా కానరావు. మన దేశ చరిత్రలో మధ్యయుగ కాలం నాటి దారుణ పరిస్థితుల కంటే పులివెందులలో హీనమైన వాతావరణం అని అచ్చెన్నాయుడు తెలిపా రు. రాయలసీమ ఫ్యాక్షన్ రాజకీయాలకు, గొడవలకు మారుపేరు. పులివెందులను వీటిలో అగ్రస్థానంలో నిలిపారు వైఎస్ రాజారెడ్డి, ఆయన వారసులు. స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు రాయలసీమలో శాంతి సామరస్యాల స్థాపనకు విశేషమైన కృషి చేసి చాలావరకు లక్ష్యాన్ని సాధించారు. ఈ ప్రయత్నాలు పులివెందులలో పలు కారణాల వలన పూర్తిగా విజయవంతం కాకపోవడంతో అక్కడి ప్రజలు ఇప్పటికీ అణచివేతలు, అంధకారంలో మగ్గుతూ వచ్చారని అచ్చెన్నాయుడు అన్నారు.



### జగన రెడ్డి తీరు

వైఎస్ రాజారెడ్డి రెండవ తరం వారసుడు జగన్‌రెడ్డి ప్రజాస్వామ్య ప్రక్రియలో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టినా ఆయన మానసికత మాత్రం పెత్తందారీ వ్యవహారమే. తాత వేసిన అప్రజాస్వామిక పునాదులను మార్చటానికి కించిత్తు ప్రయత్నం కూడా చేయకుండా అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వచ్చారు. తమ నియంతృత్వ, నిరంకుశత్వ పెత్తందారీ పోకడలతో కడప లోక్ సభ, పులివెందుల శాసనసభ నియోజకవర్గాలను తన కుటుం బ ఆస్తిగా పరిగణిస్తూ ప్రజలపై దాష్టీకం కొనసాగించారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

2019 ఎన్నికలప్పుడు ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ జగన్ రెడ్డి మరీ మరీ ప్రాథేయపడితే.. పోనీలే కుర్రవాడు అడు గుతున్నాడని కొంతశాతం ప్రజలు సానుకూలంగా స్పందిస్తే ముఖ్యమంత్రి పదవి చేపట్టి, గత నాలుగేళ్లకు పైగా రాష్ట్రంలో విధ్వంస రచన చేశారు. దాని ఫలితంగా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలు తీవ్రంగా నష్టపోయారు. అలవిగాని అప్పులు చేస్తూ.. అవన్నీ పేదవారికోసమే చేస్తున్నామని అబద్ధాలా డుతూ తన అవినీతి దందాను అప్రతి హతంగా కొనసాగిస్తున్నారు జగన్ రెడ్డి. సరైన అవగాహన లేని జగన్ రెడ్డి పాలనలో సంక్షేమమంతా సంక్షోభంలో పడిపోయి, పేదలు కూడా జగన్ దోపిడీకి సాధకాలుగా మారి, పేదలు, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన ఆర్థిక ప్రగతి కుంటుపడి, రాష్ట్రం అప్పుల కుప్పగా మారి, అణచివేతలు రాష్ట్రమంతా విస్తరించి ప్రజల భవిత అంధకారంలో పడిపోయింది. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్న జగన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ప్రజలు అమరావతే రాజధాని అంటూ నినదించటం జగన్ తీరు పట్ల ప్రజల నిరసనకు సాక్షాత్కారమని అచ్చెన్నాయుడు అన్నారు..

### జగన్‌పై పులివెందుల ప్రజల తిరుగుబాటు

తన నిర్వాకాలతో రాష్ట్ర ప్రజలతోపాటు పులివెందుల ప్రజల వర్తమానం, భవిష్యత్తులను విధ్వంసం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై రాష్ట్ర వ్యాప్తంగా పేరుకున్న తీవ్ర నిరసనకు ప్రతీకగా పులివెందుల ప్రజలు చంద్రబాబు పర్యటన సందర్భంగా ప్రభంజనం సృష్టించి తిరుగుబాటు జెండాను ఎగురవేశారు. ఈ తిరుగుబాటుతో దశాబ్దాలపాటు తాము గురౌతూ వచ్చిన అణచివేత నుంచి విముక్తి పొందాలనేది వారి మనోవాంఛ. జగన్ రెడ్డిని అధికారం నుంచి తప్పిస్తేకానీ రాష్ట్రం, పులివెందుల బాగుపడవనే నమ్మకంతో వారు రోడ్లెక్కారు. నవ్యాంధ్రను వినాశనానికి జగన్ రెడ్డి చేరువ చేస్తే దీనిని పునర్ నిర్మించగలిగిన సత్తా, తమకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కలిగించగలిగే దమ్ము కేవలం చంద్రబాబుకే ఉన్నదన్న నమ్మకంతో వారు మొదటిసారిగా రాజారెడ్డి వారసులపై ధ్వజమెత్తారు.

పులివెందుల ప్రభంజనంతో జగన్ శిబిరం తీవ్ర కలవరానికి గురైంది. వైనాట్ 175 అన్నవారు ఇప్పుడు పులివెందులలో గెలుపుపై అనుమానంలో పడ్డారు. ముందెన్నడూ పులివెందులలో చూడని ఈ ప్రజా చైతన్యాన్ని చూసి తెదేపా నాయకులు, కార్యకర్తలు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. పులివెందుల కోటను కూడా బద్దలు కొడతామన్న ధైర్యం వారిలో ఉరకలేస్తోంది.

పులివెందుల ప్రజలే తిరుగుబాటు చేస్తే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల ప్రజలు వెనుకబడతారా అని గురువారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ రెడ్డి సొంత నియోజకవర్గ ప్రజలు చూపిన ధైర్యం, తెగువ, బాధ్యతాయుతమైన స్ఫూర్తితో నవ్యాంధ్ర ప్రజలు రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక, దోపిడీ, విధ్వంసక పాలన నుంచి విముక్తి కొరకు రానున్న ఎన్నికల మహాయజ్ఞంలో తమవంతు పాత్ర పోషిస్తారని పులివెందుల సాక్షిగా బుధవారం వెల్లడైందన్నారు.

# హుషారుగా 2300 కి.మీ. మైలురాయికి చేరిన యువగళం యాత్ర!

వినుకొండ: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లా వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగుతోంది. 174వ రోజు యువగళం పాదయాత్ర గురువారం నగరాయపాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. సైకో ప్రభుత్వంపై సమరభేరి మోగిస్తూ జనప్రభంజనమై సాగుతున్న యువగళం పాదయాత్ర వినుకొండ నియోజకవర్గం కొండ్రముట్లవద్ద 2300కి.మీ. మైలురాయికి చేరుంది. ఈ సందర్భంగా వరికపూడిశెల ప్రాజెక్టుకు హామీఇస్తూ యువనేత లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 1.30లక్షల ఎకరాలకు సాగునీరు అంది పల్నాడు ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుంది. బొల్లాపల్లి మండలంలో ప్రజలసాగు, తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. దారిపొడవు నా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలుసుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకున్నారు. మరికొద్ది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి లోకేష్ ముందుకు సాగారు. నగరాయపాలెం నుంచి ప్రారంభమైన పాదయాత్ర కొండ్రముట్ల, సత్యనారాయణపురం, కొచ్చెర్ల,అంగలూరు మీదుగా వనికుంట విడిది కేంద్రానికి చేరుకుంది. 174వ రోజు యువనేత లోకేష్ 13.9కి.మీ.లు పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2313.5కి.మీ. మేర పూర్తయింది.సాక్షి తప్పుడు కథనాలపై మంగళగిరి కోర్టులో వాంగ్మూలం ఇవ్వడానికి వెళ్తున్న కారణంగా 4-8-2023న లోకేష్ పాదయాత్రకు విరామం ప్రకటించారు. 5వతేదీ ఉదయం వనికుంట నుంచి యథావిధిగా పాదయాత్ర ప్రారంభమవుతుంది.























## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### నాపై బ్రహ్మనాయుడు 5 అక్రమ కేసులు పెట్టించాడు

**- ఆరెకట్ల వాసుదేవరెడ్డి, గుమ్మనంపాడు గ్రామం**

1983 నుండి తెలుగుదేశంపార్టీ అభిమానిని. ప్రస్తుతం నా వయస్సు 74 సంవత్సరాలు. 2021లో వినాయక నిమజ్జనానికి మేం ట్రాక్టర్లు పెడితే వాటిని వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. టీడీపీ కార్యకర్తలపై రాళ్లతో దాడిచేశారు. అ సమయంలో నేను సర్దిచెప్పడానికి వెళితే నాతో పాటు 15మందిపై హత్యాయత్నం కేసులు పెట్టారు. బ్రహ్మనాయుడు ఎమ్మెల్యే అయినప్పటి నుండి నాపై అక్రమంగా 5 కేసులు పెట్టించాడు. 2014 సమయంలో నరేగా పనులు చేశాను. వాటికి సంబంధించిన రూ.40లక్షలు పెండింగ్ లో పెట్టారు. రెండు రూపాయల వడ్డీకి అప్పు తెచ్చి పనులు చేయడంతో అసలు, వడ్డీ కలిపి బాకీ రూ.80లక్షలకు పెరిగింది. అప్పుల బాధ భరించలేక పూర్వీకుల నుండివస్తున్న భూమి అమ్మి బాకీ తీర్చాను.

### ఇళ్లు ఉన్నవారికే స్థలాలు ఇచ్చారు

**- రమణమ్మ, కొండ్రుముట్ల గ్రామం**

మా గ్రామంలో వైసీపీ నాయకుల అగడాలకు అడ్డులేకుండా పోయింది. ఇళ్ల స్థలాలు లేనివారికి కాకుండా సొంత ఇళ్లు ఉన్నవారికే స్థలాలు ఇచ్చారు. సచివాలయంలో పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోలేదు. టీడీపీ సానుభూతిపరుల ఇళ్లల్లో పెన్షన్లన్నీ తీసేశారు. తమకు నచ్చిన వారికి మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారు. అర్హత ఉన్నవారికి కూడా చేయూత పథకం నిలిపేశారు. డ్రైనేజీల్లో పూడిక తీయడం లేదు. దీంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది.

### 30 ఇళ్లకు ఒక బోరు పంపు మాత్రమే ఉంది

**- హసీనా, కొండ్రుముట్ల నిశ కాలనీ**

మా ప్రాంతంలో 30ఇళ్లు ఉన్నాయి. మా ఇళ్లన్నింటికీ కలిపి కేవలం ఒక బోరు పంపు మాత్రమే ఉంది. అది చెడిపోతే పక్కవీధుల్లోకి వెళ్లి నీళు తెచ్చుకోవాల్సి ఉంటుంది. పంపు చెడిపోతే వారం రోజుల వరకు పట్టించుకునే నాధుడు ఉండడు. వైసీపీ అధికారంలోకి వస్తే ఇంటింటికీ నీటి కుళాయిలు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక అడిగితే పట్టించుకోవడం లేదు. డ్రైనేజీలు ఏర్పాటుచేయకపోవడం వల్ల మురుకినీరు వీధుల్లో ప్రవహిస్తోంది. ప్రస్తుతం ఉంటున్న ఇళ్లకు పట్టాలు లేవు, ఓటీఎస్ కట్టించుకుని పట్టాలు ఇవ్వలేదు. పూర్వీకులు ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు కట్టుకున్నాం. ఒక్కో ఇంట్లో 3 కాపురాలు ఉంటున్నాం. స్థలాలు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే మా సమస్యల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు.



## శ్మశానవాటిక లేక ఇబ్బందులు:

### సత్యనారాయణపురం గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం సత్యనారాయణపురం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో శ్మశానవాటిక లేక అంత్యక్రియలు చెరువుల, పొలాల్లో చేయాల్సి వస్తోంది. గ్రామంలో మురుగునీటి కాల్వలు లేవు. వర్షాకాలం వస్తే దోమలబెడద తట్టుకోలేకపోతున్నాం. పొలాలకు వెళ్లేందుకు దారి లేక రైతులు, కూలీలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటీ హాలు నిర్మించాలి.

**గ్రామసీమల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం**

వైసిపి నాయకులకు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజాసమస్యలపై శ్రద్ధలేదు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామాలను పూర్తిగా గాలికొదిలేశారు. పంచాయతీలకు చెందిన కేంద్రం విడుదల చేసిన రూ.9 వేల కోట్లు వైసిపి ప్రభుత్వం దొంగిలించింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామసీమల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం. రోడ్లు, డ్రైనేజి, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం. సత్యనారాయణపురంలో స్మశానవాటికకు స్థలం కేటాయిస్తాం. పొలాలకు వెళ్లే పుంతరోడ్ల నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం.

## ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలి:

### కొచ్చర్ల గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం కొచ్చర్ల గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో 5,500 జనాభా ఉంది. శుభకార్యాలు జరుపుకోవడానికి మండపం నిర్మించాలి. గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉంది. సురక్షిత నీటి కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలి. ఎస్సీలకు కమ్యూనిటీ హాలు నిర్మించాలి. అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతున్నాయి, వాటిని పేదలకు అందించాలి. పేదలకు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించండి.

**ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గుక్కుడు నీళ్లివ్వలేని అసమర్థుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం. జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం నిధులిచ్చి వాటా సొమ్ము చెల్లించలేక పథకాన్ని అమలుచేయలేని చేతగాని ప్రభుత్వమిది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. కబ్జాకు గురైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతాం. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇంటిస్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తాం.





# అజయ్‌రెడ్డి, సాక్షిలపై లోకేష్ న్యాయపోరాటం

- అసత్య కథనాలపై క్రిమినల్ కేసులు దాఖలు
- పాదయాత్రకి 4న విరామం... మంగళగిరి కోర్టులో వాంగ్మూలం

అసత్య కథనాలు ప్రచురించిన సాక్షి, కట్టుకథలతో ఆరోపణలు చేసిన అప్పటి స్కిల్ డెవలప్మెంటు చైర్మన్ అజయ్‌రెడ్డిలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు మంగళగిరి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులను దాఖలు చేసిన లోకేష్, వాంగ్మూలం నమోదుకు శుక్రవారం(4-8-2023)న కోర్టుకు హాజరు కానున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సాగుతున్న యువగళం పాదయాత్ర నుంచి గురువారం రాత్రి ఉండవల్లి నివాసానికి చేరుకుని, శుక్రవారం ఉదయం మంగళగిరి కోర్టుకి లోకేష్ హాజరవుతారు.

స్కిల్ డెవలప్మెంటులో భారీ స్కాం అంటూ 2022లో అప్పటి చైర్మన్ అజయ్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి నారా లోకేష్‌పై అసత్య ఆరోపణలు చేశారు. తనకు సంబంధంలేని అంశంలో చేసిన ఆరోపణలపై లోకేష్ తన న్యాయవాదులతో అజయ్ రెడ్డికి నోటీసులు పంపారు. అటునుంచి ఎటువంటి సమాధానం లేకపోవడంతో తన పరువుకి భంగం కలిగించిన అజయ్ రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని మంగళగిరి కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు. స్కిల్ స్కాంపై ఈడీ కొరడా పేరుతో 2022 డిసెంబర్ నెలలో సాక్షిలో ఓ కట్టుకథతో కథనం వేశారు. వాస్తవంగా జీఎస్టీ అవకతవకలకు పాల్పడిన కంపెనీలకి ఈడీ నోటీసులు ఇస్తే, దానిని స్కిల్ డెవలప్మెంట్ స్కాం పేరుతో అప్పటి టీడీపీ ప్రభుత్వం, నాటి మంత్రి లోకేష్‌కి ఆపాదిస్తూ అసత్యాలు అచ్చువేసి వదిలేశారు. దీనిపై సాక్షికి తన న్యాయవాదులతో నోటీసులు పంపారు. నోటీసులు అందుకున్న సాక్షి పత్రిక ఎటువంటి వివరణ వేయకపోవడం, తిరుగు సమాధానం ఇవ్వడం గానీ చేయలేదు. తన పరువుప్రతిష్టలకి భంగం కలిగించిన సాక్షిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళగిరి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు. ఈ రెండు కేసుల్లోనూ మంగళగిరి కోర్టులో లోకేష్ వాంగ్మూలం ఇవ్వనున్నారు.

# అంగలూరులో అరటిపంటను పరిశీలించిన లోకేష్

వినుకొండ నియోజకవర్గం అంగలూరు వద్ద అరటితోటవద్ద రవాణాకు సిద్ధంగా ఉన్న అరటి గెలలను యువనేత లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా అరటి రైతు శ్రీనివాసరావు తన కష్టాలను చెబుతూ... జి-9రకం అరటి 3ఎకరాలు సాగు చేశాను, 3లక్షల పెట్టుబడి పెడితే ఎకరాకు రూ.20 వేల చొప్పున రాబడి వచ్చింది. టన్ను 30వేలు పలకాల్సిన పంటను కొనుగోలుదార్లు రాక రూ.3 వేలకు అమ్ముకున్నాను. మరో రెండెకరాల్లో జామ తోటవేస్తే పురుగుపడి కాయ చెడిపోయింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి బీమా సొమ్ము అందడం లేదు. ఏటేటా నష్టాలతో వ్యసాయం చేయడం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు.



**హార్టీకల్చర్ పంటలకు రాయితీలు, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం**

వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి ఉండటం వల్లే రైతులకు ఇన్ని కష్టాలు. కష్టకాలంలో అన్నదాతలకు అండగా నిలవాల్సిన జగన్ తాడేపల్లి ప్యాలెస్‌ను వదిలి బయటకు రావడం లేదు. టీడీపీ హయాంలో ఉద్యానవన రైతులకు డ్రిప్, ఇన్‌పుట్ సబ్సిడీలతోపాటు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాం. అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి విదేశాలకు అరటి, చీనీపంటల ఎగుమతికి చేయూతనిచ్చాం. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రకాలను రైతులను ప్రోత్సహించాల్సి ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక హార్టీకల్చర్ పంటలకు రాయితీలు, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. మరో 9నెలలు ఓపిక పట్టండి, మీకోసం పనిచేసే చంద్రబాబు ముఖ్యమంత్రిగా వస్తారు.

# భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలి: అంగలూరు గ్రామస్తులు



వినుకొండ నియోజకవర్గం అంగలూరు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 2వేల మంది జనాభా నివసిస్తున్నారు. 80 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామం పరిధిలో అగ్రహారాల క్రింద 1,254ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.

మా భూములకు ప్రతి యేటా పన్నులు చెల్లిస్తున్నాం. ఈనాం భూములు కావడంతో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు అందడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా భూములకు సమగ్ర సర్వే చేయించాలి. నిషేధిత జాబితా నుండి మా భూములను తొలగించి పట్టాలు ఇప్పించాలి.

**న్యాయబద్ధంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు**

ఈనాం భూములకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా చాలాచోట్ల సమస్య ఉంది. అధికారంలోకి వచ్చాక సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ అనుభవదారులను గుర్తిస్తాం. దీర్ఘకాలంగా భూములను సాగుచేసుకుంటున్న వారికి రుణాలిచ్చేలా బ్యాంకర్లతో చర్చిస్తాం. నిబంధనలకు లోబడి న్యాయబద్ధంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

# గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు: వనికుంట గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం వనికుంట గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 500కుటుంబాలు నివసిస్తున్నాయి. గ్రామస్తులంతా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాం. పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాం. పిల్లలను చదివించుకోవడం కూడా కష్టంగా మారింది. మా గ్రామంలో మంచినీటి సమస్య అత్యధికంగా ఉంది. ఫ్లోరైడ్ నీటి వల్ల అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాం. గత నాలుగేళ్లుగా మా గ్రామం అభివృద్ధికి నోచుకోలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

**వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం**

వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రరైతాంగాన్ని అప్పుల్లో ముందువరసలో నిలిపారు. గతంలో రూ.75వేల ఉన్న ఏపీ రైతుల సగటు అప్పు, ఇప్పుడు 2.5లక్షలకు చేరింది. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు రూ.3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేస్తానన్న జగన్ ఎన్నికల తర్వాత ముఖం చాటేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిఇంటికీ కుళాయి అందించి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.



# సంపాదకీయం



# ధన దాహంతో భవిష్యత్‌ను తవ్వేస్తున్న ఇసుకాసురులు!

బకాసురుడి ఆకలి అయినా తీరు తుందేమో కానీ అధికార పార్టీ వైసిపి నాయకుల ధన దాహం తీరేటట్లు లేదు. ధన దాహంతో భవిష్యత్ ను తవ్వేస్తున్నారు అధికార పార్టీ నాయకులు. విచ్చలవిడి ఇసుల తవ్వకాలు భావితరాల అవసరాలకు, జలసంక్షోభానికి, పర్యావరణ విఘాతానికి ప్రధాన కారణం కాబోతున్నాయి. పకృతి ప్రసాదించిన జాతిసంపదను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలు తప్పుకు పోతున్న వైకాపా ఇసుక మాఫియాకు అండగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి, పెన్నానదులలో కాక చిన్న,చిన్న ఉపనదుల్లో ఏళ్ల తరబడి కొండలు వలే గుట్టలు పడివున్న ఇసుకను వేలాది లారీలతో కొల్ల గొట్టేస్తున్నారు వైసీపీ నాయకులు. జలవనరుల పరిరక్షణ చట్టాలు, నిబంధనలు ఎన్ని వున్నా ఆ నిబంధనలు ఉల్లంఘించి తవ్వేస్తున్నారు. 1-2 మీటర్లు లోతు కన్నా ఎక్కువ తీయకూడదు. కానీ ఇసుక ఎంత లోతు ఉంటే అంత లోతు తవ్వేస్తున్నారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాలలో వున్న ఇసుక ర్యాంపులు అధికార పార్టీ నాయకులకు కాసుల వర్షం కురికిస్తున్నాయి. ఇసుక మాఫియా బరితెగించి ఇసుకను తరలిస్తున్న పద్ధతిని చూస్తే కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. కృష్ణా నదికి అడ్డంగా పెద్ద,పెద్ద తూములు వేసి కృష్ణా నదిలో రోడ్డు నిర్మించారు. దీనిని బట్టి ఇసుక మాఫియా ఎంత యధేచ్ఛగా సహజ వనరులను దోపిడీ చేస్తున్నారో అర్థం అవుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇసుకను ప్రజలకు ఉచితంగా అందించింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇసుకను వ్యాపార వస్తువుగా మార్చడంతో ఇసుక మాఫీయా భవిష్యత్ తవ్వి పారేస్తుంది. అనుమతి 2 కోట్ల టన్నులు ఉంటే, 6కోట్ల టన్నులు తవ్వుతున్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా నదుల్లో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు అధికార పార్టీ పెద్దల నేతృత్వంలో రూ 10 వేల కోట్ల దోపిడీ జరిగి నట్లు సమాచారం. జగన్ నాలుగేళ్ల లో 3సార్లు ఇసుక పాలసీలు మార్చారు. తెలుగుదేశం హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ 1500 ఉండగా జగన్ హయాలో ట్రాక్టర్ రూ 5000 వేలకు చేరింది.

రాష్ట్రంలో జయప్రకాష్ పవర్ వెంచర్స్ పేరుతో అధికారపార్టీ పెద్దలు యధేచ్ఛగా సాగిస్తున్న ఇసుక అక్రమ తవ్వకాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ స్పందించింది.రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై నిగ్గుతేల్చేందుకు ఎన్ జిటి అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ, గనులశాఖ, కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులతో సంయుక్త కమిటీని ఏర్పాటుచేసింది. ఇసుక తవ్వకాల్లో హెవీ మిషనరీ ఉపయోగించరాదన్న ఎన్ జిటి ఉత్తర్వులను పక్కనబెట్టి గోదావరి, కృష్ణా నదుల్లో డ్రెడ్జర్లు ఉపయోగించి తవ్వకాలు సాగించారు.జాతీయ హరిత ట్రిబ్యునల్ ఎన్జీటీ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో 110 ఇసుక రీచ్‌లలో సెమీ మెకనైజ్డ్ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలి. కానీ రాజ్యాంబద్ధ సంస్థ ఎన్జీటీ ఆదేశాలు, కోర్టుల ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రభుత్వ పెద్దల అండతో ఇసుక మాఫియా చెలరేగిపోతున్న తీరు చూస్తే చట్టాలు, నిబంధనలు వైసిపి నాయకులకు వర్తించవా అన్న రీతిగా వుంది. జెపి పవర్ వెంచర్స్ సంస్థను గుత్తె దారుగా చూపించి ఇసుక దందా పెద్దఎత్తున సాగుతుంది. 3-4 మీటర్ల లోతువరకు ఇసుక తవ్వుతున్నారు. ఒక్కొక్క లారీలో 35 నుండి 40 టన్నుల వరకు ఇసుక లోడు చేస్తున్నారు. సెమీ ఉత్తర్వులు ప్రకారం రాష్ట్రంలో ఎక్కడా భారీ యంత్రాలతో ఇసుక తవ్వడానికి వీల్లేదు. ఇసుకాసురులు నదీ గర్భాల్లోకి జొరబడి భారీ యంత్రాలతో రోజు కొన్ని లక్షల టన్నుల ఇసుకను వేల లారీలు,ట్రాక్టర్లతో దోచుకొంటున్నారు. వర్షాకాలం కావడంతో అవసరాల కోసం వివిధ జిల్లాలలో లక్షల టన్నుల్లో ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేశారు.కొండల్ని తలపించేలా కుప్పలు పోసి సొమ్ము చేసుకొంటున్నారు. ఈ విషయంలో గనులు శాఖ అధికారులు వైసిపి నేతలకు అండగా నిలిచారు.

కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి పొరుగు రాష్ట్రాలకు ప్రతిరోజూ 2వేల లారీలకు పైగా ఇసుకను తెలంగాణా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి లారీ లక్ష వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ఇసుక దందాకు సాక్షాత్తు రాష్ట్ర మంత్రులే నేతృత్వం వహిస్తున్నారు.రాష్ట్రంలో ఇసుకమాఫియా ఎన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్నా ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో (సెబ్) అటు వైపు కన్నెత్తి చూడదు.ఇసుక ర్యాంపులలో వే బ్రిడ్జిలు లేవు. కేవలం అంచనాల మేరకు లోడ్ చేస్తున్నారు. ఇసుక తవ్వకాలు, విక్రయాలు, రవాణాపై గనుల శాఖ ఎస్ ఈ బీ అధికారులు తనిఖీలకు వెళ్లరు.ఎంత లోతు ఇసుక తవ్వుతున్నా అడిగే నాధుడే లేదు.ఇసుక రేవులు,నిల్వ కేంద్రాల్లో డిజిటల్ చెల్లింపులు అంగీకరించడం లేదు.నగదు చెల్లిస్తే నే ఇసుక లోడ్ చేస్తున్నారు.చిన్న కిరాణా షాపుల్లో కూడా ఆన్‌లైన్ చెల్లింపులు జరుగుంటే రోజు కోట్లలో వ్యాపారం జరిగే ఇసుకకు ఆన్ లైన్ చెల్లింపులకు అనుమతి లేకపోవడం అంటే డైరెక్టు నగదు చెల్లింపులు ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయి. ఇసుక నుండి కాసులు పిండుకొనే విద్యలో మహా ప్రావీణ్యులు వైసిపి నాయకులు. రాష్ట్రాన్ని తవ్వి పారెయ్యడంలో వాళ్ళు ఉద్దండ పిండాలు. ఇసుక ర్యాంపుల్లో వేలాది లారీలు, వందలాది మంది కార్మికులు, పదుల సంఖ్యలో ప్రొక్లైయినర్ల ఇసుక తవ్వకాలు రాత్రింబవళ్ళు కొనసాగుతున్నాయి. లారీలు వెళ్ళేందుకు నదిపై ఏకంగా రోడ్లు నిర్మించారంటే అధికార పార్టీ వైసీపీ నాయకుల ఆగడాలు ఎంత తెగించాయో ప్రజలు అర్థం చేసుకోవాలి. నది ప్రవాహానికి అడ్డంగా రోడ్డు వేయకూడదన్న నిబంధన వుంది. ఆ నిబంధన తుంగలో తొక్కి సహజ సంపదను దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ అండతో ఇసుక నుండి కనక రాసులు పోగేసుకొంటున్నారు అధికారపార్టీ నాయకులు ఇసుకను కొల్ల గొడుతున్నా, ప్రభుత్వానికి ఆదాయ రాకపోయినా పట్టించుకోవడం లేదు. దీని మూలంగా నదులు భౌగోళిక స్వరూపాలు మారి ఫలితంగా వరదలు, కరువులు సంభవించే ప్రమాదం వుంది. ఆనకట్టల పునాదుల స్థిరత్వం దెబ్బతిని వాటి ఉనికే ప్రశ్నార్థకం అవుతుంది.

ప్రభుత్వ ప్రోద్బలంతోనే ఇసుకాసురులు నదీగర్భాల్లో జొరబడి ఇష్టారాజ్యంగా తవ్వుతున్నారు. ఇసుక మాఫియా ఆగడాలు తెలిసినా పట్టించుకొని అధికారులు. భూగర్భజలాలు బయట పడేలా లోతుగా తవ్వకాలు జరుపుతున్నారు.వాల్టా చట్టాన్ని ప్రభుత్వం తూట్లు పొడవడంతో భూగర్భజలాలకు పెనుప్రమాదం ఏర్పడింది.ప్రవేటు సంస్థకు తవ్వకాలు అప్పగించడమే కాదు వాల్టా చట్టానికి సవరణలు చెయ్యడం ఎవరి ప్రయోజనాలకోసం అని పర్యావరణ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. గతంలో అనుమతి వున్న రీచ్‌లలో కూడా ఇసుక తవ్వకాలు అడ్డగోలుగా తవ్వకుండా నిబంధనలు వుండేవి .కానీ ఇప్పుడు ఇష్టారాజ్యంగా తవ్వకాలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం వాల్టా చట్టం సవరణ చెయ్యడం దారుణం.నదుల్లో ప్రమాదకరంగా గోతులు తవ్వుతున్నారు.ఇసుక ధరను మూడు నుండి నాలుగు రెట్లు ధరను పెంచింది.దీంతో ఇసుక మాఫియా గుట్టు చప్పుడు కాకుండా పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకొంటున్నారు.దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడటమే కాదు విలువైన ఖనిజ సంపద కనుమరుగై పోతుంది. ఒక్కొక్క లో లారీ 40 టన్నులు వరకు లోడు చేస్తారు. హైదారాబాద్‌లో లారీ ఇసుక ధర రూ, లక్షకు పైగా ధర పలుకుతుంది.కృష్ణానది పరీవాహక ప్రాంతాల రీచ్‌ల నుండి వేలాది లారీలతో ఇసుక తరలి పోతుంది.ఉదాహరణ కి ఒక్క చందర్లపాడు మండలం కాసరబాద రేవు నుండే రోజుకు 1000 లారీలతో ఇసుకను తరలిస్తున్నారు.ఈ ఇసుక రవాణాలో అధికార పార్టీలో ప్రధాన వ్యక్తుల ప్రమేయం ఉండటంతో అధికారులు సైతం నోరు మెదపడం లేదు.

ఇసుక మనిషి నిత్య జీవితంలో కీలక వనరు గా మారిన పరిస్థితులలో రానున్న రోజుల్లో ఇసుక భూమి నుండి కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందంటూ ఐక్యరాజ్య సమితి తాజాగా హెచ్చరించడం ఆందోళన కలిగించే విషయం.ఇదే విధంగా ఇసుక తవ్వకాలు జరిగితే భూమి మీద ఇసుక లభ్యత సంగతి మాట అలా ఉంచితే, భూగోళం ఉనికే ప్రమాదంలో పడే అవకాశం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ ఇసుక దోపిడిని ఆపాలని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. ప్రకృతిలో ఇసుక తయారు కావడానికి పట్టే సమయంతో పోలిస్తే వినియోగం వేల రెట్లు వేగంతో సాగుతుందని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఈ వినియోగపు తీరే ఇసుక కొరతకు దారి తీస్తోంది. పెద్ద ఎత్తున పారిశ్రామీకీకరణ, పట్టణీకరణ జరుగుతుండటంతో రానున్నరోజుల్లో ఇసుక వినియోగం మరింతగా పెరగనుందని ఐక్య రాజ్య సమితి అంచనా వేసింది. అంతే కాకుండా రాష్ట్రంలో వ్యవసాయం తరువాత ఉపాధిపై ఎక్కువ మంది ఆధారపడుతున్నరంగం భవన నిర్మాణ రంగమే అని చెప్పాలి. ఇసుక కొరత కారణంగా నిర్మాణ రంగం కుదేలు కావడంతో రాష్ట్రంలో చోటుచేసుకున్న దుష్పరిణామాలు చూస్తున్నాం. నాలుగేళ్లుగా వైసీపీ ఇసుక కొరత సృష్టించడంతో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు పనులు లేక రోడ్డున పడిన విషయం తెలిసిందే. ఇసుక తవ్వకాలలో అధికారపార్టీ నేతల,కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. ఉపాధి కల్పనతో పాటు, అభివృద్ధికి కీలకమైన ఇసుక వినియోగం, నియంత్రణకు సంబంధించి పటిష్ట విధానాన్ని రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. విచ్చలవిడిగా సాగుతున్న ఇసుక తవ్వకాలతో అనేక పర్యావరణ సమస్యలతో పాటు, సామాజిక సమస్యలు కూడా తలెత్తుతున్నాయని, ఇసుకతో పాటు, నీరు కూడా మాయమవుతోందని, ఇది జలచరాలపై ప్రభావం చూపనుందని ఐక్య రాజ్యసమితి హెచ్చరించడం ఆందోళన కలిగిస్తుంది. పకృతి ప్రసాదించిన జాతిసంపదను కాపాడాల్సిన ప్రభుత్వం తప్పుకు పోతున్న ఇసుక మాఫియాకు అండగా నిలుస్తున్నది జగన్ ప్రభుత్వం.

## పంచాయతీ నిధుల మళ్లింపుపై కేంద్రానికి ఫిర్యాదు

**- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాల సీతారామ్‌కు ఫిర్యాదు చేసిన ఏపీ సర్పంచ్‌ల సంఘం సభ్యులు -**



అమరావతి (చైతన్యరథం) : పంచాయితీ ఖాతాల్లో ఉన్న నిధులను జగన్ ప్రభుత్వం దోచేస్తోందని, ఈ విషయంపై కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాల సీతారామ్‌ను టీడీపీ ఎంపీలు రామ్మోహన్‌నాయుడు, కనకమేడల రవీంద్రకుమార్ కోరారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో ఏపీ సర్పంచ్ ల సంఘం సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ... తమ ఫిర్యాదుపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని నిధుల దోపిడీపై విచారణకు ఆదేశించి.. చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 8,600 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇవ్వకుండా దోచేసిందన్నారు. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సర్పంచుల అంశాన్ని వివరించామని రామ్మోహన్‌నాయుడు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు నేరుగా నిధులు ఇస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా సర్పంచులు ఢిల్లీ వచ్చి సమస్యలపై పోరాటం చేస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో సర్పంచుల అంశంపై పోరాటం చేస్తాం.. ప్రశ్నిస్తామని అన్నారు. సర్పంచులకు టీడీపీ ఎంపీల సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపీ రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు.

## పులివెందులలో పాగా వేయడం ఖాయం

**చంద్రబాబు పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు - జగన్ రెడ్డి పనిఅయిపోయింది : బీటెక్ రవి**



పులివెందుల (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పులివెందుల పర్యటనను అడ్డుకునేందుకు అధికారపార్టీ చేసిన కుట్రలు ఏవి ఫలించలేదని, ప్రజలు స్వచ్ఛందంగా చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వ్యాఖ్యానించారు. అధినేత పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ గురువారం ఓ వీడియో విడుదల చేశారు. పులివెందుల లో చంద్రబాబు సభ చూసి వైసీపీ నాయకులు జేంబేలు ఎత్తిపోతున్నారని, ఓర్వలేనితనంతో కొంతమంది వైసీపీ నాయకులు పసుపునీటితో సభ జరిగిన ప్రాంతాన్ని కడగడం హాస్యాస్పందంగా ఉందన్నారు. బాబాయి వివేకాను అత్యంత దారుణంగా చంపేసి ఇలానే రక్తాన్ని కడిగిన అనుభవం ఇప్పుడు వారికి పనికొచ్చిందని ఎద్దేవా చేశారు. వివేకానంద రెడ్డి రక్తపు మరకల్ని కడిగినం త సులువుగా చంద్రబాబు చెప్పిన మాటలను ప్రజల గుండెల్లో నుంచి ఎప్పటికి కడగలేరని అన్నారు. పర్యటన అనంతరం కూడా కొంతమంది వైసీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టింగులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వై నాట్ 175 అని జగన్ రెడ్డి అంటున్నారని, కానీ వై నాట్ పులివెందుల అని తాము ఇప్పటికే నిరూపించామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో సైతం టీడీపీ అభ్యర్థి గెలవడం జరిగిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ పాగా వేస్తుందని బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్ర అప్పులపై ఆర్థికమంత్రి బుగ్గన బుకాయింపులు

- రూ.7 లక్షల కోట్ల వైసీపీ అప్పును కేవలం రూ.లక్షా 70 వేల కోట్లుగా చూపుతున్నారు
- పబ్లిక్ ఫండ్‌లోని ఉద్యోగుల సొమ్మును వాడుకుని అది తమ హక్కు అంటారా?
- యనమల రామకృష్ణుడు ఆగ్రహం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అప్పులపై ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మరోసారి అబద్ధాలు వల్లెవేశారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. రాష్ట్ర వాస్తవ ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరిస్తున్న పత్రికలపై అసంతృప్తిని వెళ్లగక్కుతూ... నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం బుగ్గన చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రూ.7 లక్షల కోట్ల అధికార, అనధికార అప్పులు చేసింది. కానీ, గత ప్రభుత్వాల కంటే తక్కువ అప్పులు చేశామంటూ బుగ్గన బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. 18 మంది ముఖ్యమంత్రులు 66 ఏళ్లలో రూ.3,62,375 కోట్లు అప్పులు చేస్తే కేవలం జగన్ రెడ్డి నాలుగేళ్లలో దాదాపు రూ.7లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారు. గత ఐదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వృద్ధిరేటు 10.78 శాతం ఉంటే జగన్ రెడ్డి అసమర్థత కారణంగా అది 6.4 శాతంకు పడిపోయింది. వైసీపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ అంత అద్భుతంగా ఉంటే ప్రధాన రంగాలైన వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగం ఎందుకు సంక్షోభంలో మునిగిపోయాయి? బుగ్గన చెబుతున్నట్లు అప్పులపై వైసీపీ ప్రభుత్వం పారదర్శకంగా లెక్కలు చెబుతుంటే రూ.1,36,198 కోట్లు బడ్జెట్‌లో చూపకుండా అప్పులు చేశారని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వైసీపీ ప్రభుత్వాన్ని ఎందుకు తప్పుపట్టింది? ప్రభుత్వాలు ఇంతే అప్పులు చేశాయని ఆర్‌బీఐ ఎప్పుడూ ధృవీకరించదు. ప్రభుత్వాలు ఇచ్చిన సమాచారాన్ని బట్టే కేంద్ర ప్రభుత్వమైనా, కాగ్ అయినా, ఆర్‌బీఐ అయినా తమ నివేదికలు ఇస్తాయి. వైసీపీ ప్రభుత్వం తాము చేసిన అప్పులపై తప్పుడు సమాచారం ఇచ్చి వాటిని రాజ్యాంగ సంస్థలు ధృవీకరించాయని చెప్పడం దిగజారుడుతనం. అధిక అప్పులు తెచ్చుకునేందుకు విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించారు. మోటార్లకు మీటర్లు పేరుతో రైతుల మెడకు ఉరితాళ్లు బిగించి అదనపు అప్పులు తెచ్చుకున్నారు. పబ్లిక్ ఫండ్ లోని ఉద్యోగుల సొమ్ములను వాడుకోవడమే కాకుండా వాటిని వాడుకోవడం ప్రభుత్వం హక్కు అని చెప్పడం దేనికి నిదర్శనం? సంపద సృష్టిలో కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వం కంటే మెరుగ్గా చేసిందని బుగ్గన అబద్ధాలు ఆడుతున్నారు. 2014-19 మధ్య కాలం కంటే 2019-23 మధ్య కాలంలో 10 శాతం అదనంగా సంపద సృష్టించామని చెబుతున్న బుగ్గన రూ.1.75 లక్షల కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించలేక ఎందుకు న్యాయస్థానం చేత చీవాట్లు తిన్నారు? చంద్రబాబు బడ్జెట్ లో 45 శాతం నిధులు సంక్షేమంపై ఖర్చు చేస్తే వైకాపా ప్రభుత్వం కేవలం 24 శాతానికే ఎందుకు పరిమితమైంది? సంక్షేమం పేరుతో బడుగు, బలహీన వర్గాలకు ఆశ పెట్టి ఎందుకు మోసం చేస్తున్నారు? ప్రజలపై రూ.2 లక్షల కోట్ల భారాలు మోపి వారిని పేదలుగా చేసి జగన్ రెడ్డి మాత్రం దేశంలోనే ధనిక సీఎంగా ఎలా రూపాంతరం చెందారు? చంద్రన్న ఐదేళ్ల పాలనలో 12.18



శాతంగా ఉన్న మూలధన వ్యయంను జగన్ రెడ్డి 6.77 శాతానికి దిగజార్చి దేశంలోనే అతి తక్కువ మూలధన వ్యయం చేసిన రాష్ట్రంగా ఏపీని దిగజార్చారు. తెలుగుదేశం ప్రభుత్వ దిగిపోయే నాటికి ఉన్న రూ.13 వేల కోట్ల రెవెన్యూ లోటును రూ.48 వేల కోట్లకు, రూ.20 వేల కోట్లగా ఉన్న ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు చేర్చారని గురువారం ఒక ప్రకటనలో యనమల దుయ్యబట్టారు.

## ఆర్-5 జోన్‌పై హై కోర్టు స్టే జగన్ రెడ్డికి చెంపదెబ్బ

**పేదల మధ్య చిచ్చు పెట్టే కుట్ర: తెనాలి శ్రావణ్ కుమార్**



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి లో ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హై కోర్టు స్టే ఇవ్వడం జగన్ రెడ్డికి చెంప పెట్టని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. కోర్టు తీర్పులు తెలిసి కూడా చెల్లని పట్టాలు ఇచ్చి బడుగు, బలహీన వర్గాలను జగన్ మోసం చేశారని గురువారం ఒక ప్రకటనలో శ్రావణ్‌కుమార్ విమర్శించారు. అమరావతి స్థానిక పేదలకి, బయట పేదలకీ మధ్య రాజకీయ ప్రయోజనం కోసమే గొడవలు పెట్టేందుకు కుట్ర చేశారు. అమరావతిలో టీడీపీ హయాంలో నిర్మించిన్న 5,200 టిడ్కో ఇళ్లు పేదలకు ఎందుకు ఇవ్వలేదు? ఇప్పటికైనా జగన్ రెడ్డి రాజకీయ కుట్రలు మాని ఏ ఊరి పేదలకు ఆ ఊరిలోనే పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టించి ఇవ్వాలి. అమరావతిలో నిర్మించి ఉన్న టిడ్కో ఇళ్లు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలి. దళితుల పట్ల జగన్ రెడ్డి చేసే కుట్రలను కోర్టు సాక్షిగా అమరావతి జేఏసీ ఎండగట్టింది. మీ బండారాన్ని బట్టబయలు చేసింది. రైతులు 1330 రోజుల నుంచి చేస్తున్న దీక్షలకు ప్రతి ఫలమే ఈ తీర్పు. ప్రజా రాజధానిని అమరావతిని నాశనం చేసేందుకే పూనుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అమరావతిలో ప్రణాళికా బద్ధంగా నవనగరాలు నిర్మించేందుకు సంకల్పించింది. ఆర్ -5 జోన్ లోని స్థలాలు సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ కంపెనీలు నెలకొల్పేందుకు కేటాయించారు. అవి వస్తే రాష్ట్రంలోని యువతకు సుమారు 3.80 లక్షల ఉద్యోగాలు వస్తాయి. కానీ యువత నోట్లో మట్టికొట్టే విధంగా, పరిశ్రమలు రాకుండా చేసేందుకు పరిశ్రమలకు అనుకూలమైన స్థలాలను పేదలకు ఇంటి పట్టా పేరుతో అక్కడ కేటాయిస్తున్నారు. రాజధానిలోని పేదల కోసం అర్ - 3 జోన్ లో 2,500 ఎకరాలు భూముల్ని మాస్టర్ ప్లాన్ లో కేటాయించారు. కానీ జగన్ రెడ్డి అక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా ఆర్ -5 లో కేటాయించారు. దానికి కారణం మాస్టర్ ప్లాన్‌ను చెడగొట్టే ప్రయత్నమేనని శ్రావణ్ కుమార్ ఆరోపించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాన్ని పక్కా ప్రణాళికతో భర్తీ చేయాలి

- లిఖిత పూర్వక పరీక్షకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- పారదర్శకతతో నియామకాలు చేపట్టాలి
- డీఎస్సీ, గ్రూపు 2 నోటిఫికేషన్ ఇవ్వకపోతే ఉద్యమానికి సిద్ధంగా నిరుద్యోగులు
- ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు డిమాండ్



అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం విశ్వ విద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాన్ని ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా కాకుండా న్యాయ వివాదాలు తలెత్తకుండా, పక్కా ప్రణాళికతో సత్వరం పూర్తి చేయాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ఏటా జనవరి ఒకటో తారీఖునే జాబ్ కాలెండర్ ఇస్తామని ఊదరగొట్టి నాలుగన్నరేళ్ళ పాలనా కాలంలో ఒక్క సరైన నోటిఫికేషన్ యివ్వకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం హడావిడి పడుతుండడం వల్ల నిరుద్యోగులకు విశ్వాసం కలగడం లేదన్నారు. ఇటీవల తమ ముగ్గురు ఎమ్మెల్సీల బృందం గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని రాష్ట్రంలో నెలకొన్న ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలను విన్నవించిన సంగతిని గుర్తు చేశారు. రాష్ట్రంలోని యూనివర్శిటీల్లో 70 శాతం వరకు ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదన్నారు. ఇంకా ఈ పోస్టులను అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయకపోవడం మూలంగా విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యా ప్రమాణాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో డిగ్రీ, పీజీ చదువుల కోసం తమ పిల్లలని ఆంధ్రప్రదేశ్ లో కాకుండా వ్యయ, ప్రయాసలకు ఓర్చి చెన్నై, కలకత్తా, ఢిల్లీ యూనివర్సిటీల్లో చదివించుకునే దుస్థితి తలెత్తిందన్నారు. ఈ విషయంలో మన రాష్ట్రల ప్రజలు చేసుకున్న ఖర్మ ఏమిటని ప్రశించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన ఉన్నత చదువులు ఆక్స్‌ఫర్డ్, క్రేంబ్రిడ్జి స్థాయి ప్రమాణాలకు తీసుకెళ్తామని, ఇంటికో సత్య నాదెళ్ళను తయారు చేస్తామని చెబుతూ ఆచరణలో మాత్రం నాలుగేళ్ళుగా నియామకాలపై శ్రద్ధ చూపలేదన్నారు. ఇప్పుడు తమ పార్టీ నుంచి వచ్చిన ఒత్తిడి మూలంగా నియామకాల ప్రకటన ఇస్తున్నట్టుగా వుందని అన్నారు. చాలా విషయాల్లో ప్రభుత్వం అనాలోచితంగా ముందుకు వెళ్ళడంతో కోర్టులు మొట్టికాయలు వేసి స్టేలు ఇవ్వడం మూలంగా ప్రజా ధనంతో పాటు విలువైన సమయం వృథా అవుతున్నదన్నారు. ఈ పరిస్థితుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియలో సాంకేతిక అవాంతరాలు తలెత్తకుండా సత్వరమే నోటిఫికేషన్ ఇచ్చి పారదర్శకంగా, సామర్థ్యం గల అర్హులతో నియామకాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే మన విశ్వవిద్యాలయాల ప్రమాణాలు పెరుగుతాయనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఖాళీలున్నటువంటి డీఎస్సీ, పోలీసు రిక్రూట్మెంట్, గ్రూప్ 2, గ్రూప్-4, జూనియర్ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, గురుకులాల్లో బోధనా సిబ్బంది, ఎ.ఇ, ఎ.ఇ.ఇ. పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ల ఊసే ఎత్తకపోవడం విచారకరం అన్నారు. పట్టణప్రాంతాల్లో కోచింగులు తీసుకుంటూ కఠోర సాధన చేస్తున్న లక్షలాది మంది గ్రామీణ నిరుద్యోగ యువత నోటిఫికేషన్లు లేక పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు. లక్షలాది రూపాయిల అప్పులు చేసి నోటిఫికేషన్స్ లేక మనోవ్యధతో ఒకరిద్దరు నిరుద్యోగులు బలవన్మరణాలకు పాల్పడటం శోచనీయమని అన్నారు. ఉత్సాహం ఉప్పొంగే నిజాయితీ గల యువత ప్రభుత్వ కొలువులు సాధిస్తే పాలనారంగంలో పెనుమార్పులు చూపించ వచ్చన్నారు. అటువంటి యువత అవకాశాలను దెబ్బతీసి, అడగకపోయినా ఉద్యోగ విరమణ వయసు పెంచడం ప్రభుత్వ దివాలాకోరుతనానికి ప్రబల నిదర్శనంగా చెప్పారు. యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో ఖాళీలను పక్కా ప్రణాళికతో, ఎటువంటి న్యాయవివాదాలకు తావులేకుండా అర్హులైన అభ్యర్థులతో 90 రోజుల్లో భర్తీ చేయాలన్నారు. నియామక ప్రక్రియలో లిఖిత పూర్వక పరీక్షకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పారదర్శకతతో సమర్థులైన, అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయాలన్నారు. డీఎస్సీ, గ్రూపు 2 పోస్టులకు నోటిఫికేషన్ వెంటనే ఇవ్వకపోతే, వాటి కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధంగా వున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి వ్యవహరించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవి రావు చెప్పారు.

## అంతిమ విజయం అమరావతి రైతులదే

**- మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు**



అనకాపల్లి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం 29 వేల మంది రైతులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసి రైతులు తమ భూములను 34,000 ఎకరాలు ఎటువంటి పరిహారం తీసుకోకుండా ల్యాండ్ పోలింగ్ పద్ధతిలో ఇచ్చిన రైతులను వైసీపీ ప్రభుత్వం వారిని నట్టేట ముంచి వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అర్5 జోన్‌లో ప్రభుత్వం చేపట్టిన ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని ఆయన హర్షించారు. ఈ మేరకు స్థానికులకు స్వీట్లు పంపిణీ చేసి అమరావతి రైతులకు మద్దతు పలికారు. సీఆర్ డీ ఏ చట్టానికి జగన్ రెడ్డి తూట్లు పొడిచారని, హైకోర్టు సీఎంకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రభుత్వాన్ని నమ్మి భూములిచ్చిన రైతులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అమరావతి రైతులపై భౌతిక దాడులకు పాల్పడి ఉద్యమాన్ని అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేసినా అంతిమంగా రైతులు విజయం సాధించారని అన్నారు. అమరావతి రైతులకు టీడీపీ అండగా ఉంటుందని నాగజగదీశ్వరరావు వ్యాఖ్యానించారు.

# బీసీ జనగణన చేయకుండా బీసీలకు జగన్ రెడ్డి తీరని ద్రోహం: యనమల

**- పులివెందుల కూడా టీడీపీ దేనని ధీమా**

**- జగన్ సభలకు జనం కరవు, గేట్లు దూకి పారిపోతున్నారని చురకలు**



అమరావతి (చైతన్యరథం): సామాజిక న్యాయానికి దోహదపడే బీసీ జనగణనను దేశ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలే చేపడుతుంటుంటే.. జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ జనగణన చేయకుండా బీసీలకు తీరని ద్రోహం చేస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. బీసీలు ఎంతమంది ఉన్నారు..? వారి ఆర్థిక స్థితిగతు లేంటి..? దారిద్ర్యరేఖ దిగువన ఉండడానికి గల కారణాలు ఏంటి? సంచార జాతులుగా ఎంత మంది ఉన్నారు? వారి ఆర్థిక పరిస్థితి వంటి సమాచారం బీసీ జనగణన ద్వారానే వస్తుందని గురువారం ఒక ప్రకటనలో యనమల తెలిపారు. ఈ సమాచారం లేకుండా జగన్ రెడ్డి ఏ విధంగా పాలన సాగిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనగణన చేయవచ్చని పట్నా హైకోర్టు కూడా చెప్పింది, బీహార్ ప్రభుత్వం కూడా మొదలుపెట్టింది. జగన్ మాత్రం ఎందుకు మౌనంగా వున్నారు? బీసీ జనగణనను జగన్ రెడ్డి పట్టించుకోవడం లేదు. బీసీలంటే జగన్ రెడ్డికి ఎందుకు అంత కక్ష? బీసీల విషయంలో లెక్కలేనితనం చూపుతున్న జగన్ రెడ్డికి త్వరలో బీసీలే బుద్ధి చెబుతారు. వెంటనే బీసీ జనగణనను మొదలు పెట్టాలి.

టీడీపీ హయాంలో చట్ట సభల్లో రిజర్వేషన్లు, బీసీ జనగణన వంటి కీలక అంశాలపై అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపిస్తే వాటిని ఆమోదించుకునేందుకు కూడా జగన్ రెడ్డి దృష్టి పెట్టకపోవడం దుర్మార్గం. అప్పులపై ఉన్న శ్రద్ధ బీసీల సంక్షేమంపై లేదు. వైసీపీ నుంచి గెలిచిన 151మందిలో 140 మంది అవినీతి తిమింగలాలే అనే విషయం ఏడీఆర్ నివేదిక ద్వారా బట్టబయలైంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సహజ వనరులను దోచుకుంటున్నారు. దేశంలో అత్యధిక ధనిక ఎమ్మెల్యేల జాబితా చూస్తే.. వైసీపీ ఎమ్మెల్యేలే మొదటి స్థానంలో ఉన్నారు. అయినకాడికి దోచుకుని రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారు. నేరాలు, ఘోరాలు, లూటీలు, విధ్వంసాలు, విద్వేషాలతో వైసీపీ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారు. ఎన్నికల కమిషన్ దొంగ ఓట్లపై దృష్టిపెట్టిన విధంగానే వైసీపీ ఎమ్మెల్యేల అక్రమ సంపాదనపై దృష్టి పెట్టాలి. అవినీతి సొమ్ముతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయకుండా కాపాడాలి. డబ్బు ప్రభావం లేకుండా పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలి. అత్యంత అణగారిన వర్గం చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉంది. పులివెందుల కూడా తెలుగుదేశం పార్టీదే అనే విషయం నిన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బహిరంగసభ ద్వారా తేలిపోయింది. జగన్ రెడ్డి సొంత నియోజకవర్గం, సొంత ఊరిలో కూడా చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం జగన్‌పై ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతోంది. జగన్ రెడ్డి సభలకు బలవంతంగా తరలించినా ప్రజలలు రావట్లేదు.. కానీ చంద్రబాబు నాయుడు సభలకు స్వచ్ఛందంగా ప్రజలు హాజరై మద్దతు తెలుపుతున్నారు. పేదల సంక్షేమ పథకాలను రద్దు చేసి ప్రజా సంపదను పెత్తందారులకు దోచిపెట్టడం ద్వారే జగన్ సభలకు జనం కరువవుతున్నారు. బాదుడే బాదుడుతో తాడేపల్లి ప్యాలెస్‌ను నింపుకునేందుకు ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారు. సీఎం జగన్ ప్రసంగిస్తున్న సమయంలోనే సభకు హాజరైన వారు మధ్యలోనే లేచి వెళ్లిపోతుండటం దేనికి సంకేతమని యనమల ప్రశ్నించారు.

## జగన్ రెడ్డి పాలన ఓ మాయాజాలం : పుట్టా సుధాకర్ రెడ్డి

మైదుకూరు (చైతన్యరథం): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన మాయాజాలమని మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. చాపాడులో గురువారం సాయంత్రం భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మహాశక్తి కింద ఆడబిడ్డ నిధికి నెలకు రూ.1500, తల్లికి వందనం కింద రూ.15 వేలు, మహిళలకు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం, మూడు సిలిండర్లు పంపిణీ వంటి పథకాలు ప్రవేశపెడుతారన్నారు. ఒకసారినన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నేతలు ప్రభాకర్‌రెడ్డి, అక్బర్‌వలి, సలీం, నాయబ్‌రసూల్, రవిశంకర్‌రెడ్డి, రామాంజనేయులు, రామమోహన్, ప్రభాకర్, బాసుమియా పాల్గొన్నారు.

## విజయవాడ సెంట్రల్ అభివృద్ధిని గాలికొదిలేశారు

**- నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై బొండా ఉమామహేశ్వరరావు మండిపాటు -**



విజయవాడ (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో అభివృద్ధి అనేది లేదని, 2014 నుండి 2019 వరకు 400 కోట్ల రూపాయలతో సెంట్రల్ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని నియోజకవర్గ టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం 30వ డివిజన్ లోని దావు బుచ్చయ్య కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను ఆయన పరిశీలించారు. దేవి నగర్ టు మధురానగర్ ఫ్లైఓవర్, సెంట్రల్ నియోజకవర్గంలో ఆనాడు బ్రహ్మాండమైన రోడ్లు, డ్రైన్ లు ఉండేవని రూ.150 కోట్లతో ఎల్ ఎస్ టీ సూపర్ డ్రైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ గొంగళి అక్కడే వేసినట్టు ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయని, ఈ ప్రాంతంలో గద్దె వెంకట్రావు నగర్ నుంచి గుణదల ఫ్లైఓవర్ వరకు వెళ్లే ప్రధానమైన మెయిన్ రోడ్డు ఆనాడు తాను శాసన సభ్యులుగా ఉన్న కాలంలో కోటి రూపాయలు నిధులు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. పనులు మొదలయ్యే నాటికి ఎన్నికల కోడ్ రావడం వల్ల పనులు ఆగిపోయాయని, అనంతరం ఏర్పడిన ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల కాలం గడిచిన ఇప్పటికీ కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. వైసీపీ ప్రభుత్వ అసమర్ధ పాలనను చూసిన ప్రజలందరూ విసిగి పోయారని, అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీ రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు.

# కమీషన్ల కక్కుర్తితో లడ్డూ ప్రసాదం తయారీలో నాణ్యతకు తిలోదకాలు

**- ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిన టీటీడీ -**

**- లడ్డూ ప్రసాదం తయారీలోని నాణ్యతా లోపాలను విజిలెన్స్ విభాగం పరీక్షిస్తుందా..లేదా? -**

**- అపవిత్ర చర్యలతో తిరుమల ప్రాశస్త్యాన్ని, పవిత్రతను మంటగలుపుతున్న టీటీడీ -**

**- తిరుమల క్షేత్రంలో జరిగే ఘటనలపై ప్రభుత్వం తక్షణమే ఒక కమిటీ వేసి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి -**

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చి రామ్ ప్రసాద్ విమర్శ -**



అమరావతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని శ్రీవారి భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని, ఆ ప్రసాదంలోనే స్వామివారిని చూసుకొని భక్తులు తరిస్తారని, అలాంటి లడ్డూ ప్రసాదాన్ని ఈ ప్రభుత్వం వ్యాపార వస్తువుగా మార్చిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చి రామ్‌ప్రసాద్ విమర్శించారు. లడ్డూ తయారీలో నాసిరకం పదార్థాలు వాడుతున్నారని, టీటీడీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా వ్యవహరిస్తోందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కమీషన్ల కక్కుర్తితో నాణ్యతా రహితంగా మార్చారన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూప్రసాదం తయారీలో గతంలో నాణ్యమైన గోధుమపిండి, దేశవాళీ ఆవునెయ్యి, యాలుకలు, పచ్చకర్పూరం, జీడిపప్పు, బాదంపప్పు వాడేవారు. ఎంతోమెత్తగా నోటిలో వేసుకోగానే కరిగిపోయేలా, కమ్మని రుచితో ఉండేది. అలాంటి లడ్డూ నేడు క్రికెట్ బాల్ లా గట్టిగా తయారైంది. ఇప్పుడు ఇస్తున్న లడ్డూ రెండు రోజులకే వాసనవచ్చి, బూజు పడుతోంది. కమీషన్ల కక్కుర్తితో లడ్డూ తయారీలో నాసిరకం పదార్థాలు వాడుతున్నారు. గతంలో ఏ1 క్వాలిటీ జీడిపప్పు వాడేవారు..ఇప్పుడున్న ప్రసాదంలో జీడిపప్పు బదులు ముక్కలే కనిపిస్తున్నాయి. స్వామి వారి సేవలు, కైంకర్యాలకు వినియోగించే పాలన్నీ తిరుమలలోని గోశాల నుంచే రావాలి. ఇప్పుడు స్వామివారి సేవలకు బయటిపాలు నివేదిస్తున్నారని చెబుతున్నారని బుచ్చి రామ్‌ప్రసాద్ విమర్శించారు.

**ప్రసాదాలు, గదుల అద్దెల ధరలు పెంచారు**

టీడీపీ ప్రభుత్వంలో స్వామి వారి లడ్డూ ప్రసాదం ధర రూ.25లు అయితే, ఈ ప్రభుత్వం దాన్ని రూ.50కి పెంచింది. రూ.25ల వడ ప్రసాదం ధరను రూ.100కు పెంచారు. కల్యాణ లడ్డూ ధర రూ.100 నుంచి రూ.200లకు పెంచారు. గత ప్రభుత్వంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ఉచితంగా చిన్న లడ్డూలు అందించేవారు. ఇవాళ అలా పంచడం లేదు. గదుల అద్దె ధరలు కూడా భారీగా పెంచారని రామ్‌ప్రసాద్ దుయ్యబట్టారు.

**పవిత్రమైన ప్రసాదాన్ని ఎన్నికల వేళ తినుబండారంలా పంచిపెట్టారు**

పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని గతంలో ఎన్నికల సందర్భంలో ఇష్టమొచ్చినట్టు తినుబండారాల్లా పంచిపెట్టారు. ప్రతి విషయంలో ఈ ప్రభుత్వం తిరుమల ప్రాశస్త్యాన్ని, పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించడం బాధాకరం. ఈ ప్రభుత్వానికి ఏమాత్రం హిందూ ధర్మంపై, మతంపై గౌరవమున్నా.. స్వామి వారిపై భయభక్తులున్నా ప్రసాదం తయారీలో నాణ్యమైన పదార్థాలే వాడాలి. స్వామివారి సన్నిధిలో జరిగే అన్నప్రసాద వితరణకు ఉచితంగా కూరగాయలు, ఇతర నిత్యావసరాలు అందించే వారిపై కూడా ప్రభుత్వం కావాలనే కక్షసాధింపులకు పాల్పడుతోంది. బాధ్యతాయుతంగా, ధర్మంగా పనిచేయాల్సిన టీటీడీని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చి స్వామివారి పవిత్రతను మంటగలుపుతున్నారని రామ్‌ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**

గతంలో లడ్డూతయారీకి ఆవునెయ్యి సరఫరా చేసే కంపెనీల్ని కాదని, టీటీడీ బోర్డులోఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఇతర కంపెనీలకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ అప్పగించారు. అలానే ఒక గ్రూప్‌గా ఏర్పడి, జీడిపప్పు, బాదంపప్పు, యాలుకల సరఫరా టెండర్లు కొట్టేసే పనిలో ఉన్నారు. ఈ - ప్రొక్యూర్‌మెంట్ ముసుగులో కావాల్సిన వారికే టీటీడీ టెండర్లు కట్టబెడుతోంది. దశాబ్దాలుగా స్వామివారి ప్రసాదం తయారీకి అవసరమైన వస్తువులు అందిస్తున్న వారు, నేడు ఈ ప్రభుత్వానికి నచ్చక పోవడం వెనకున్న రహస్యం అందరూ తెలుసుకోవాలి. లడ్డూప్రసాదం తయారీకి వినియోగించే పదార్థాలను విజిలెన్స్ తనిఖీ చేసిందా.. చేస్తే ఎలాంటి లోపాలు గుర్తించింది? ఏ అంశాలను ఆధారం చేసుకొని టీటీడీ దశాబ్దాలనుంచి స్వామివారి సేవలో నిమగ్నమైన సంస్థల్ని పక్కనపెట్టింది? జే ట్యాక్స్ కలెక్షన్స్ కోసమే ప్రతిష్టాత్మక సంస్థల్ని కాదని పనిగట్టుకొని మరీ నచ్చినవారికి కాంట్రాక్టులు కట్టబెడుతున్నారు. మఠాధిపతులు.. స్వామీజీలు కూడా తిరుమల లడ్డూ తయారీ వ్యవహారంలో జరుగుతున్న లోగుట్టు వ్యవహారాలపై దృష్టిపెటాలి. గతంలో టీటీడీ విభాగం ఎలా పనిచేసేదో, గత ప్రభుత్వాలు తిరుమల క్షేత్రాన్ని, అక్కడి క్రతువుల్ని, ఇతరత్రా వ్యవహారాల్ని ఎంత పవిత్రంగా నిర్వహించేవో ఆలోచించాలి. అప్పటికీ.. ఇప్పటికీ టీటీడీ పనితీరు, ప్రవర్తన ఎలా మారిందో గ్రహించాలి. టీటీడీలో జరిగే తప్పిదాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి. తక్షణమే ఒకకమిటీ వేసి, ప్రసాదం తయారీ సహా, ఇతర కార్యక్రమాలపై నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకోవాలని రామ్ ప్రసాద్ డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో అత్యంత అవినీతి పరుడు బొల్లా బ్రహ్మనాయుడు

**- అధికార పార్టీ ఎమ్మెల్యేపై ధ్వజమెత్తిన పల్నాడు టీడీపీ అధ్యక్షుడు జీవీ**



వినుకొండ (చైతన్యరథం): వినుకొండలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చూసి వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ అయిందని, నియోజకవర్గ వైసీపీ నేత బొల్లా బ్రహ్మనాయుడు ఓటమి భయంతో పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారని, సీటు రాదనే టెన్షన్ పట్టుకోవడంతో ఏం మాట్లాడుతున్నాడో కూడా అర్థంకావడం లేదని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. బొల్లా బ్రహ్మనాయుడు ఓ పనికి మాలిన వెదవా అని, వినుకొండ ఎమ్మెల్యే రాష్ట్రంలోనే అత్యంత అవినీతి పరుడు అని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను విమర్శలు చేసే అంతా స్థాయి బొల్లాకు లేదని, బొల్లా అవినీతి అంతా బట్టబయలు చేస్తామన్నారు. బొల్లా దోపిడీలను వినుకొండ ప్రజలు గమనించారని, మగతనం గురించి బొల్లా మాట్లాడడం హాస్యాస్పందగా ఉందన్నారు. అవినీతిపై సవాల్ చేస్తే పారిపోయిన సన్యాసి బొల్లా అని జీవీ ఆంజనేయులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చివరకు సీటు కూడా రాదనే టెన్షన్ పట్టుకుంది." అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు మండిపడ్డారు.

## నియంత కంటే ఘోరంగా రాష్ట్రంలో రాక్షస పాలన

- సత్తెనపల్లిలో యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి
- శ్రేణులకు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పిలుపు



సత్తెనపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను నియోజకవర్గంలో విజయవంతం చేయాలని టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ శ్రేణులకు సూచించారు. ఈ మేరకు గురువారం స్థానిక పీ.వీ.ఎస్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విభజన అనంతరం లోటు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని ఐదేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం గాడిలో పెట్టిందని, నవ్యాంధ్ర నిర్మాణానికి చేసిన కృషి చేశారని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు తీసుకు వెళ్తున్న సమయంలో, ఒక్కచాన్స్ ఇవ్వండని కాళ్లావేళ్లా ప్రాధేయపడి 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి... రాష్ట్రంలో విధ్వంసం దమనకాండ అవినీతి అక్రమాలు కక్షసాధింపులతో నాశనం చేస్తున్నారని కన్నా మండిపడ్డారు. వైసీపీ బాదుడే బాదుడు పాలనలో బాధితులు కాని వారు లేరని కర్షకులు, కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు మాకొద్దీ అరాచకపాలన అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాథమికంగా పౌరులకు ఇచ్చిన ప్రశ్నించే హక్కుని వైసీపీ నేతలు హరించారని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నియంత కంటే ఘోరంగా రాక్షస పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.

## అన్నదాతల్ని ఆదుకోండి

- డ్రైన్లలో పూడిక తీసి పుణ్యం కట్టుకోండి
- నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలంటూ ఎమ్మార్వోకు విన్నవించిన వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): అధికారుల నిర్లక్ష్యం, పాలకుల చేతకానితనానికి అన్నం పెట్టే అన్నదాతలు నష్టపోవడం అత్యంత బాధాకరమని, నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం నుండి పరిహారం అందించి అండగా నిలవండి అంటూ తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్ ఛార్జి వర్ల కుమార్ రాజా పామర్రు మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వేసవి కాలంలో చేపట్టాల్సిన పూడిక తొలగింపు, గుర్రపు డెక్కను తొలగించకపోవడం కారణంగానే వేలాది ఎకరాలు మునిగిపోయి, రైతులకు కన్నీరు మిగిల్చాయి. స్థానిక ఎమ్మెల్యే దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ ఆదుకోవడంపై చూపడంలేదు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం వ్యాప్తంగా ఎక్స్‌కావేటర్లు అందించి కాలువలు, డ్రైన్లలో పూడిక తొలగింపు పనులు చేపట్టాం. ఈ నేపథ్యంలో అధికారులు మరింత చొరవ చూపి, రైతుల్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకటగురుమూర్తి, మండల తెలుగు రైతు నేక్కలపూడి మురళీ, ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంటు నాయకులు,నియోజకవర్గ నాయకులు,అనుబంధ సంఘాలు, తెలుగుయువత, అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట మండలానికి సాగునీటి చెరువులకు నీటిని అందించే కాచ వరం సప్లై ఛానల్ ను రైతులు, నాయకులతో కలిసి పరిశీలించిన టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

## రాష్ట్రాన్ని క్యాసినోకు అడ్డాగా మార్చేసిన ఘనత జగన్‌రెడ్డిదే!

- మత్స్యకారుల సామాజిక అభివృద్ధి సదస్సులో పాల్గొన్న కొల్లు రవీంద్ర



అవనిగడ్డ (చైతన్యరథం) : రాష్ట్రాన్ని క్యాసినో, పేకాటలకు అడ్డాగా తయారు చేసిన దౌర్భాగ్యం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికే చెల్లుతుందని, నిజమైన జల క్రీడలని పక్కనపెట్టి... క్యాసినోలను ప్రోత్సహిస్తున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అవనిగడ్డ నియోజక వర్గంలో జరిగిన మత్స్యకారుల సామాజిక అభివృద్ధి సదస్సులో నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.... అవనిగడ్డ నియోజకవర్గంలో ఎంతో ప్రాముఖ్యం చెందిన జల క్రీడలను ప్రోత్సహించడానికి గత ప్రభుత్వ హయాంలో తాను క్రీడాశాఖ మంత్రిగా పాఠశాల భవనాన్ని రూ.3 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి చాలా మంది యువత ఈ క్రీడలో ప్రాముఖ్యం పొంది శిక్షణ తీసుకొని ఇదే నియోజకవర్గ నుంచి ఇద్దరు మహిళలు నేషనల్ లెవెల్లో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఈ రోజు ఆ భవనాన్ని చూస్తుంటే చాలా బాధేస్తుందని, టీడీపీ హయాంలో దాదాపు 90% పనులు పూర్తయ్యా యని, ఇంకో 10 శాతం పూర్తి చేస్తే ఆ బిల్డింగ్ ఎంతోమంది క్రీడాకారులకు ఉపయోగపడేదన్నారు. కానీ అది పూర్తి చేయకుండా అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మార్చేశారని అన్నారు. ఈ రాష్ట్రంలోని యువతకి నిజమైన క్రీడలు ఆడే పరిస్థితి లేదని, దేశంలో ఏ రాష్ట్రంలోనైనా సమర్థత ఉన్న క్రీడాకారులని ప్రోత్సహిస్తారు. కానీ ఆంధ్రప్రదేశ్లో మాత్రం డబ్బులు ఉన్నవారినే క్రీడాకారులుగా తయారు గుర్తిస్తున్నారని అన్నారు. ప్రజలు మిమ్మల్ని గెలిపించింది ప్రజా సమస్యల తీర్చడానికి అని కానీ ప్రతిపక్షాలను తిట్టడం దందాలకు పాల్పడటం చేస్తున్నారని అన్నారు. టీడీపీ హయాంలో ఉన్నత లక్ష్యంతో నిర్మించిన భవనాన్ని ఇకనైనా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు.

## ఆశపెట్టి పేదల్ని మోసం చేస్తున్న జగన్‌రెడ్డి

- కోర్టు తీర్పులు తెలిసి కూడా చెల్లని పట్టాలు ఇచ్చి బడుగుల జీవితాలతో ఆటలు
- ఆర్ 5 జోన్ పై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం) : పేదలను ఆశపెట్టి సీఎం జగన్మోహన్‌రెడ్డి మోసం చేస్తున్నారని, కోర్టు తీర్పులు తెలిసి కూడా చెల్లని పట్టాలు ఇచ్చి బడుగు, బలహీనవర్గాల జీవితాలతో ఆడుకుంటున్న జగన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఆర్- 5 జోన్‌పై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టున్నారు. ఆర్- 5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం ఆదేశిస్తూ ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మన్నవ మోహనకృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అమరావతి స్థానిక పేదలకీ, బయట పేదలకీ మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం కోసమే జగన్ కుట్రకు పాల్పడుతున్నారని, నిజంగా పేదలపై చిత్తశుద్ధి ఉంటే అమరావతిలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన 5,200 టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి రాజకీయ కుట్రలు మాని ఏ ఊరి పేదలకు ఆ ఊరిలోనే పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్ 5 జోన్ చట్ట వ్యతిరేకమని తాము మొదటి నుంచీ చెబుతున్నామని.. కానీ రాజకీయ దురుద్దేశంద్దేతో జగన్ ప్రభుత్వం పేదలతో ఆడుకుందని మండిపడ్డారు. రైతులతో చేసుకున్న ఒప్పందాలను ప్రభుత్వం ఉల్లంఘించిందని, కక్షసాధింపుతోనే ప్రభుత్వం ఆర్ -5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందని, రాజ్యాంగానికి లోబడి ప్రభుత్వం పని చేయాలని సూచించారు. మూడు రాజధానుల వ్యవహారంపై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించిందని, జగన్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చినా సిగ్గులేకుండా కోర్టులకెక్కడం ఇకనైనా మానుకోవాలన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అని సుప్రీంకోర్టు తీర్పు ఇస్తుందని రైతులు, ప్రజలు ఆశిస్తున్నారని, రాజధాని విషయంలో ప్రభుత్వానికి ఆశాభంగం తప్పదన్నారు. అమరావతి రైతుల పోరాటం 1324 రోజులకు చేరుకున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరమని మోనకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు మరమ్మతులకు కేటాయించిన 50 లక్షల రూపాయల నిధులు ఏమయ్యాయి?

- డబ్బులు ఏం చేశారో చెప్పమంటే దాటవేస్తున్న వైనం
- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్



మండపేట (చైతన్యరథం): మండలంలోని ఏడిద - దుళ్ళ రోడ్డు మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.50 లక్షల రూపాయల నిధులు ఏమయ్యాయి, ఎవరి జోబి లోకి వెళ్లాయని, గోతులు చూస్తే ప్రమాద భరితంగా ఉన్నాయని దీనికి సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్ చేసారు. అధ్వానంగా ఉన్న మండపేట - ఏడిద రోడ్డును గురువారం పరిశీ లించారు. ఆయన మీడియా తో మాట్లాడుతూ.. పూర్తిగా పాడైపోయిన ఈ రహదారికి సుమారు 6 నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. లక్షలాది రూపాయల నిధులు కేటాయించిన ప్పటికీ నేటికీ కూడా ఈ రహదారి లో పెద్ద పెద్ద గోతులు ఎందుకు ఉన్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు.దీనిపై అధికా రులను అడుగగా యాభై లక్షల రూపా యలు ఖర్చు పెట్టేశామని, ఎక్కడ రోడ్డు వేసి ఈ 50 లక్షలు ఖర్చుపెట్టారో చెప్పమంటే సమాధానం చెప్పకుండా దాటవేస్తూన్నారని ఆయన ఎద్దేవా చేశారు. నియోజక వర్గంలో తాపేశ్వరం - ద్వారపూడి, మండపేట - రామచంద్రాపురం రోడ్డులు ప్రమాదకరంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎందరో గాయాల పాలవుతున్నారని, కొంతమంది ప్రాణాలు కోల్పోయినా పాలకవర్గానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం ఎవరి జోబిలోకి వెళ్ళాయో విచారణ జరిపించి వారి వద్ద నుంచి నిధులు స్వాధీనం చేసుకోవాలని, అలాగే ప్రమాదభరితంగా మారిన గోతులను వెంటనే పూడ్చి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూరమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ పక్కన చూసినా రహదారుల పరిస్థితి అధ్వానంగా మారిందని, ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, నాయకులు మందపల్లి చంద్రశేఖర్, జొన్నపల్లి సూర్యారావు, చింతపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో గాడి తప్పిన పాలన చక్కదిద్ది అభివృద్ధి పథంలో నడిపి, అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశంతోనే సాధ్యమని మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. మహాశక్తి కార్యక్రమంలో భాగంగా బందరు మండలం పోతెపల్లిలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మహిళా అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ.. మహాశక్తి ద్వారా ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. టీడీపీ అంటేనే మహిళా, రైతు సంక్షేమ ప్రభుత్వమని, రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తుందన్నారు.

## బండారు శ్రావణిశ్రీకి ఘనంగా జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ నాయకులు



సింగనమల (చైతన్యరథం): నియోజవర్గం టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణిశ్రీ జన్మదిన సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు పసపల హనుమంత రెడ్డి పుష్పగుచ్చం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు హనుమంత రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడిపి గెలిపే ధ్యేయంగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబుని, సింగనమల నియోజవర్గం ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీనియర్ నాయకులు పొదరాళ్ల రవీంద్ర,మాజీ సర్పంచ్ పెద్దప్పయ్య, యువ నాయకులు ఓబులపతి, మాజీ సర్పంచ్ చేదుల్ల నారాయణ స్వామి, జొన్న రామయ్య, బండి ఆదినారాయణ, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే మహిళల సంక్షేమం

- పార్లమెంటరీ మహిళా ఉపాధ్యక్షురాలు మంతిన ఉషారాణి



రేగిడి (చైతన్యరథం) : లాటిపాడు గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా పార్లమెంటరీ మహిళా ఉపాధ్యక్షురాలు మంతిన ఉషారాణి, నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు లచ్చుభుక్త ధనలక్ష్మి పాల్గొన్నారు. మిని మానిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన హామీలను గ్రామంలో మహిళలకు ఇంటింటికీ వెళ్లి వివరించి కరపత్రాలను అందజేశారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం మరియు మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేశారని దుయ్యబట్టారు.జగన్ వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దుచేశారన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహానాడు వేదికగా చంద్రబాబు ప్రవేశ పెట్టిన మానిఫెస్టో రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ ప్రజల జీవితాల్లో ఆనందం నింపుతూ భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో తెదేపా రేగిడి మండలం పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్, కర్నేన.మహేష్ దూబ.ధర్మారావు, చల్లా భుజంగరావు, వి.నాగభూషణం.బి.రామైనాయుడు మరియు తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరావతి రైతులకు ధర్మదేవత ఆశీస్సులు

## మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

- ఆర్-5 జోన్ ఇళ్ల అంశంలో హైకోర్టు తీర్పు వైకాపాకు చెంపపెట్టు



వినుకొండ / చిలకలూరిపేట (చైతన్యరథం) : రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే ఇవ్వడంపై మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని చంపేయాలనే ప్రభుత్వ కుట్రలు వీగిపోయాయని.. అమరావతికి, రైతులకు ధర్మదేవత ఆశీస్సులు ఉన్నాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో మూడో రోజు చిలకలూరిపేట టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. జగన్ స్వార్థపూరిత రాజకీయ కక్షలతో రాజధాని నిర్మాణాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. సైకో తరహా నిర్ణయాలతో ఈ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృథా చేస్తోందని.. ఇళ్ల స్థలాల పేరుతో రూ.100 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని తెలిపారు. రైతుల ఉద్యమంలో న్యాయముందని.. ధర్మం వారివైపే ఉందని.. అంతిమంగా గెలిచేది.. నిలిచేది అమరావతేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. పడగొట్టడం, విడగొట్టడం, చెడగొట్టడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతుందన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే ఉన్న ఊళ్లలోనే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర 2,300 కిలోమీటర్ల మలిజీ పూర్తి చేసుకున్న సందర్భంగా లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పల్నాడుకు ప్రాంతానికి వరప్రదాయని లాంటి వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి శిలాఫలకం ఆవిష్కరించడం సంతోషకరమని ప్రత్తిపాటి అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చిత్తశుద్ధితో మూడేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయనున్నట్లు లోకేశ్ హామీ ఇచ్చారని ప్రత్తిపాటి వెల్లడించారు.

## రొట్టెల పండుగ నిర్వహణలో ప్రభుత్వం విఫలం

- మండిపడ్డ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్



నెల్లూరు (చైతన్యరథం) : వైసీపీ నేతలు ఏ పని చేసినా అందులో నీతి,నిజాయితీ కరువైందని అందుకు ఉదాహరణ ఈ రొట్టెల పండుగేనని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రొట్టెల పండుగకు రాష్ట్ర పండుగ గుర్తింపు తీసుకొని వచ్చామని, ఇతర రాష్ట్రాల నుంచి దేశాల నుంచి ఇక్కడికి భక్తులు వచ్చేవారని తెలిపారు. కానీ ప్రస్తుతం పండుగ మొదలైన మూడు రోజులకే భక్తులు లేక దర్గా ప్రాంగణం వెలవెలబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నెల్లూరులో మీడియా సమావేశం నిర్వహించారు. రొట్టెల పండుగ నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అలీబాబా 40 దొంగలు మాదిరిగా 72 మందితో ఒక పనికిమాలిన కమిటీని వేశారని, దేవుడి పట్ల భక్తయినా ఉండాలి... భయమైనా ఉండాలి కానీ వైసీపీ నాయకుల వ్యవహారశైలి అందుకు పూర్తి భిన్నంగా ఉందన్నారు. బారాషాహిద్ దర్గా అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించిందని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ పనులను అర్ధాంతరంగా ఆపేసిందన్నారు. దేవుడి విషయంలో రాజకీయాలు చేయటం సరికాదన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రొట్టెల పండుగ నిర్వహించిన సమయంలో 16.5 లక్షల మంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారని, ప్రస్తుతం కనీసం మూడు నాలుగు లక్షల మంది వచ్చిన దాఖలాలు కూడా లేవన్నారు. దేవుడి కార్యం మంచి మనసుతో నిర్వహించాలని, కుతంత్రాలతో నిర్వహిస్తే ఇలానే ఉంటుందని, ప్రజలు కూడా ఇక్కడికి రావడానికి ఇష్టపడకపోవడానికి కారణం వైసీపీ నేతల వ్యవహారశైలేనన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన ప్రదేశంగా బారాషాహిద్ దర్గాను తీర్చిదిద్దుతామన్నారు.

## కేశినేని శివనాథ్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు భోజనం అందజేత

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ నేత కేశినేని ఫౌండేషన్ ఛైర్మన్ కేశినేని శివనాథ్ జన్మదినం సందర్భంగా టీఎన్‌టీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ అధ్వర్యంలో మాతృదేవోభవ వృద్ధాశ్రమంలో వృద్ధులకు గురువారం ఉదయం టిఫిన్, భోజనం అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, సీనియర్ నాయకుడు దాసరి కనకారావు,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ యాదవ్, రాజాలింగం, దాసు తదితరులు పాల్గొన్నారు.



## యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

- టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి మండల సమావేశం

మంగళగిరి (చైతన్యరథం) : మంగళగిరి నియోజకవర్గంలో జరగనున్న యువగళం పాదయాత్రను సమిష్టి కృషితో జయప్రదం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య కోరారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంగళగిరి మండల సమావేశంలో నందం అబద్దయ్య మాట్లాడుతూ పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మొదటిరోజు నిడమర్రు నుంచి ప్రారంభమయ్యే పాదయాత్రకు కార్యకర్తలు, నాయకులతోపాటు మహిళలు పెద్దఎత్తున పాల్గొని లోకేష్‌కు ఘనస్వాగతం పలకాలని ఆయన కోరారు. పాదయాత్ర మంగళగిరి నియోజకవర్గంలో పూర్తయ్యేంత వరకు పార్టీశ్రేణులంతా లోకేషతో కలిసి నడవాలని కోరారు. వైసీపీ అరాచక పాలనను ప్రజలకు వివరిస్తూనే టీడీపీ పటిష్టతకు శ్రేణులు ఐక్యతగా కృషి చేయాలన్నారు. వైసీపీని ఇంటికి పంపే వరకూ ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ, మైనార్టీ సెల్ నాయకులతో సమావేశం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ నెల 15వ తేదీ నుంచి మంగళగిరి నియోజకవర్గంలో జరగనున్న నేపథ్యంలో పాదయాత్రను జయప్రదం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య కోరారు. గురువారం మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు అధ్యక్షతన టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ మైనార్టీ సెల్, నియోజకవర్గ బీసీ సెల్, పట్టణ బీసీ సెల్, పట్టణంలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్ర ఏర్పాట్ల నిర్వహణ విషయాలపై చర్చించారు.





ప్రతిఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా సాగుతున్న లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు.

## వైసీపీ ఉండగా వ్యవసాయం దండగ - రావి



గుడివాడ (చైతన్యరథం) : నియోజకవర్గంలోని మూడు మండలాల్లో కలిపి సుమారు 40,000 ఎకరాలు పైగా వరిచేలు నీటమునగగా ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం ప్రకటించకపోవడం దారుణమని రావి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇంతవరకు రైతుల తరపున కనీసం ఒక ప్రకటన కూడా చేయక పోవడం సిగ్గుచేటని, ఇది రైతు దగా ప్రభుత్వమని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉండగా రైతులకు వ్యవసాయం చేయడం దండగని ఆయన ఆరోపించారు. కలెక్టర్‌గాని డ్రైనేజ్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు ఇంతవరకు రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేయకుండా ఏదో మొక్కుబడిగా సబ్సిడీ విత్తనాలు ఇస్తామని చెప్పడం దారుణమని రావి విమర్శించారు. మురుగు కాలువల నిర్వహణ సరిగా లేక, సరైన సమయంలో టెండర్లు పిలవ కుండా, జోగి రమేష్, కొడాలి నాని వారి అనుచరులకు టెండర్లు కట్టబెట్టడం కోసం జరిగిన టెండర్లను కూడా రద్దుచేసి, కాంట్రాక్టర్లును ఫోన్లు చేసి టెండర్లలో పాల్గొన వద్దని బెదిరించి వారి మనుషులకు కట్టబెట్టి రైతులను ఈ దుస్థితికి తీసుకొచ్చారు. స్థానిక శాసనసభ్యుడు కొడాలి నాని కి దోచుకోవడం దాచుకోవడం తప్పితే రైతుల సమస్యలు పట్టవని, పంట పొలాలు మునిగి పది రోజులైతే కనీసం అటువైపు కూడా చూడలేదని, నీకు కనీస బాధ్యత లేదా అని రావి ప్రశ్నించారు. 3,4, రోజులలో ప్రభుత్వం నష్ట పరిహారం పై సరైన ప్రకటన చేయకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని రావి పేర్కొన్నారు. ఈ సమావేశంలో దింట్యాల రాంబాబు, వాసే మురళి, యార్లగడ్డ సుధారాణి, పొలాసి ఉమామహేశ్వరరావు, పెద్ది వీరభద్రరావు, మజ్జాడ నాగరాజు, కంచర్ల సుధాకర్ సయ్యద్ జబీన్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో కోటంరెడ్డి ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర



నెల్లూరు ( చైతన్యరథం) : నియోజకవర్గ పరిధిలోని కొండ్ల పూడి గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మెన్ తాళ్ళపాక అనురాధ పాల్గొన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాల్లో భాగంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయి. తల్లికి వందనం పేరుతొ ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు, దీపం పేరుతొ ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితం అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నిత్యావసర ధరలు ఎలా ఉన్నాయి ? వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర ధరలు ఎలా పెరిగాయో మహిళలు తెలుసుకోవాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నాను. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుకి మరియు స్థానిక శాసనసభ్యుడిగా నాకు మీ అందరి ఆశీస్సులు కావాలని నెల్లూరు నియోజకవర్గ ప్రజలను కోరారు.

## జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజానగరం టిడిపి నేతలు



జగ్గంపేట (చైతన్యరథం): ఇర్రిపాక గ్రామంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు రాజానగరం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకు లు కనకాల నాగేశ్వరరావు, కంటే కేశవరావు, గద్దం కోటేశ్వరరావులు జగ్గంపేట నియోజక వర్గం టిడిపి ఇన్చార్జి మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాజనగరం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ పరిస్థితులపై సమీక్షించారు.

### చంద్రబాబు అధికారంలోకి వస్తే..

# రాష్ట్రంలో మహిళా సురక్ష ప్రభుత్వం

- వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు
- మహిళలపై జరిగే దాడులు, లైంగిక వేధింపుల్లో ఏపీ మొదటి స్థానం
- మానవ అక్రమ రవాణాలో 2వ స్థానం
- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



సఖినేటిపల్లి (చైతన్యరథం) : రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి గా మహిళా సురక్ష ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మోరి గ్రామంలో రాజోలు నియోజకవర్గ మహిళా నాయకురాళ్ల ఆధ్వర్యంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు పాల్గొని మహిళలతో ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి కర పత్రాలను ప్రతీ ఒక్కరికీ అందజేసినారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ.. వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. మైనరు బాలికల పై అఘాయిత్యాలు మితిమీరి పోతున్నాయని, వీటిని అదుపు చేయడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ దుర్మార్గాలు అన్నీ వైస్సార్సీపీ కి చెందిన వారే అవడంతో ప్రభుత్వం దుర్మార్గులను రక్షించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ నేరాలు ఘోరాలలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని, గడచిన మూడు సంవత్సరాలలో ఆంధ్ర ప్రదేశ్ లో 1500 లకు పైగా అత్యాచారాలు, లైంగిక దాడులు జరిగినవని, దేశంలో మహిళలపై జరుగుతున్న ఘోరాలలో మూడవ వంతు ఘోరాలు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయ న్నారు. లైంగిక వేధింపులో దేశంలో మొదట స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. మానవ అక్రమ రవాణాలో రెండవ స్థానంలో ఉందన్నారు. పనికి వెళ్ళిన చోట మహిళల పై జరుగుతున్న దాడుల్లో రెండవ స్థానంలో ఉంది మన రాష్ట్రం అన్నారు. మహిళలను అవమాన పరచడంలో మొదటి స్థానం ఆంధ్రప్రదేశ్ దే అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల పన్నెండు వేలమంది లైంగిక నేరస్తుల జియో టేకింగ్ అయిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ఇటువంటి దుర్మార్గాల నుండి మహిళలు రక్షింపబడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు.

## కంచల గ్రామానికి వెంటనే రోడ్డును పునరుద్ధరించాలి



- రోడ్డు పూర్తిగా ధ్వంసమై వారం రోజులు గడుస్తున్న చర్యలు శూన్యం
- అకాల వర్షాలు, వరదలకు రైతులకు కన్నీరే మిగిలింది
- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం) : కంచల గ్రామం నందు గురువారం నాడు స్థానిక తెదేపా నేతలతో కలిసి ఇటీవల వరద ముంపుకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డును మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాలకు అనుసం ధానంగా ఉండే కంచల గ్రామ రోడ్డు పూర్తిగా ధ్వంస మైన ఇప్పటికీ పాలకులలో చలనం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఈ రహదారి గుండా వందలాదిమంది రైతు కూలీలు,విద్యార్థులు మరియు జీవనోపాధి కోసం స్థానిక ప్రజానీకం ప్రయాణం చేస్తుంటారని అన్నారు. అనుకోని ఈ అకాల వర్షాలు, వరదల వలన రైతాంగం కంట కన్నీరే మిగిలింది. వరి నారుమళ్లు పూర్తిగా పాడైపోయాయని, పంట పెట్టుబడులు మొత్తం ఈ వరదలలో తుడిచి పెట్టుకుని పోయాయని ఆమె అన్నారు. రాష్ట్రమంతటా మరియు గ్రామాలలో రోడ్ల పరిస్థితి మరి అధ్వానంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలి, అనునిత్యం అనేక గ్రామాలను అనుసంధానం చేస్తూ రద్దీగా ఉండే కంచల గ్రామ రోడ్డును తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామని తంగిరాల సౌమ్య అన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు



పోలవరం, ఏలూరు (చైతన్యరథం): ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పోలవరం కాలువ పరిసర గ్రామాలు ముంపుకి గురై సుమారు 10 రోజుల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతూ ఉండడంతో, ఈ ప్రభుత్వ కనీసం తినడానికి కూడా పనికిరాని కూరగాయలను బాధితులకు పంపిణీ చేస్తుందని తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి వరద బాధితులకు నిత్యవసర వస్తువులు వెంటనే పంపిణీ చేయాలని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలకు సూచించారు.

గోదావరి వరదల వలన ముంపుకు గురయిన వేలేరుపాడు మండల కేంద్రంలోని బాధితులను పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజ నేయులు, దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ , పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బోరగం శ్రీనివాసులు, ఏలూరు నియోజక వర్గం ఇంచార్జి బడేటి చంటి, చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి పరామర్శించి వారికి ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 కేజీలు సంచి (బంగాళదుంపలు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి) పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించారని, గోదావరి వరదలకు మండలంలో ప్రజలు అల్లాడుతుంటే జగన్ తాడేపల్లి నివాసంలో నిద్ర పోతున్నాడనీ, 4 సంవత్సరాల నుండి అర్, అర్ ప్యాకేజీలు ఇవ్వకుండా, పునరావాస కాలనీలో గృహాల నిర్మాణం పూర్తి చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గత సంవత్సరం వచ్చిన వరదలకు ఇచ్చే నష్ట పరిహారం అందరికీ ఇవ్వలేదని, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నిర్వాసితులకు ప్యాకేజీలు ఇచ్చి పునరావాసం కల్పించాలనీ డిమాండ్ చేశారు.

## సీఎం జగన్ రాజీనామా చేయాలి

- డిమాండ్ చేసిన టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి (చైతన్యరథం): దాదాపు 50వేల మంది నిరుపేదలను ఇళ్ళ స్థలాల పేరుతో నమ్మించి, మోసం చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని, కోర్టు తీర్పు వ్యతిరేకంగా ఉంటుందని తెలిసి కూడా పేదలను మోసం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ మండిపడ్డారు. ఆర్ 5 జోన్ విషయంలో హైకోర్టు, సుప్రీం కోర్టులు అనేక చెంప దెబ్బలు కొట్టినా... సీఎం జగన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమ న్నారు. ఓట్ల కోసమే అర్ 5 జోన్ సృష్టించారని, అర్ 3 జోన్ లో పేదలకు నివేశనా స్థలాలు ఇచ్చే అవకాశం ఉన్నా, కేవలం రాజధానిపై పగతో, కక్షతో తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్నట్లు కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు. న్యాయస్థానాలలో తుది తీర్పు రాకుండానే పంతం పట్టి పట్టాల పంపిణీ, భూమి పూజ వంటి కార్యక్రమాలను చేపట్టారని , కోట్ల రూపాయల ప్రజధనాన్ని దుర్వినియో గానికి పాల్పడ్డారని అన్నారు. సుప్రీం కోర్టుకు వెళ్లి సాధించినట్లు, సామాజిక అమరావతి అని పెద్ద పెద్ద మాటలు చెప్పిన జగన్... హైకోర్టు తీర్పుపై ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నిం చారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో వంచించిన నిరుపేదలకు సెంటు పట్టాలు ఎక్కడ ఇస్తారో స్పష్టం చేయాలని, ఇడుపులపాయ ఎస్టేట్ లోనా, లోటస్ పాండ్ లోనా, బెంగుళూరు ప్యాలెస్ లోనా? అని రఫీ ప్రశ్నించారు.

## ఉల్లిపాయ దెబ్బకు వెనక్కి మళ్లిన విమానం

- విమానంలో ఘాటు వాసన రావడంతో అత్యవసరంగా ల్యాండింగ్
- సాంకేతిక సమస్యకు ఎలాంటి ఆధారాలు లేవు




కొచ్చిన్ : సాధారణంగా ఫ్లైట్ టేక్ ఆఫ్ అయినప్పుడు ఏదైన సాంకేతిక సమస్యలు, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు విమానాల దారి మళ్లించడం లేదా దగ్గర్లోని విమానాశ్రయంలో ల్యాండింగ్ చేయించడం లాంటివి చేస్తుంటారు. విమానంలో ఘాటు వాసన రావడంతో అత్యవసరంగా వెనక్కి మళ్లించారు. కొచ్చి నుంచి షార్జాకు బయలుదేరిన విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక వివరాల్లోకి వెళ్తే.. కొచ్చి నుంచి షార్జాకు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఆగస్టు 2న రాత్రికి బయలుదేరింది. ఆ ఫ్లైట్‌లో మొత్తం 175 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే విమానం ఎగిరిన కొద్దిసేపటికి ఏదో ఘాటు వాసన వస్తుందని ఓ ప్రయాణికుడు సిబ్బందికి ఫిర్యాదు చేశాడు. దీంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. వెంటనే అప్రమత్తమైన పైలట్.. విమానాన్ని వెనక్కి మళ్లిస్తున్నట్లు ప్రకటించాడు. అయితే కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ అయ్యాక ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత ఇంజినీరింగ్ బృందాలు వచ్చి విమానాన్ని చెక్ చేశాయి. పొగ లేదా సాంకేతిక సమస్య చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లభించలేవు. చివరికి విమానంలోని సరకు రవాణా విభాగంలో ఉల్లి లేదా కూరగాయాల బాక్స్ ఆ ఘాటు వాసనకు కారణమని గుర్తించారు. ఇదిలా ఉండగా ఈ ఘటనకు సంబంధించి అదే విమానంలో షార్జాకు వెళ్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కులల్‌నాదన్ స్పందించారు. ఘాటు వాసన వచ్చిన సమయంలో విమానంలో గందరగోళం నెలకొందని చెప్పారు. చివరకి ఫ్లైట్‌ను సురక్షితంగా ల్యాండ్ చేయడంతో అందరం ఊపిరి పీల్చుకున్నామని చెప్పారు.జరిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. కార్గోలో పెట్టిన ఉల్లి లేదా కూరగాయల నుంచే ఆ ఘాటు వాసన వచ్చి ఉండొచ్చని వెల్లడించింది. అయితే సాధారణంగా గల్ఫ్ దేశాలకు వెళ్లే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో కూరగాయలు, పండ్లను భారీ ఎత్తులో తరలిస్తుంటారు.

## ఆధార్ అప్‌డేట్‌పై బిగ్ న్యూస్..

- గడువు సమయాన్ని పెంచుతూ కీలక ప్రకటన



ఢిల్లీ : భారతదేశంలో ప్రతి చిన్న అవసరానికి ఆధార్ నెంబర్ తప్పనిసరిగా మారింది. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడానికి ఆధార్ తప్పనిసరి చేయడంతో ఆధార్ కార్డును లైవ్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే పుట్టిన దగ్గరి నుంచి చనిపోయే వరకూ ఆధార్ ఏదో రూపంలో అవసరం అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ నిర్వహించే సుమారు 1,200 ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు సేవా బట్వాడా కోసం ఆధార్ ఆధారిత గుర్తింపు ఉపయోగిస్తారు. అదనంగా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు వంటి ఆర్థిక సంస్థల వంటి సేవా ప్రదాతలు అందించే అనేక ఇతర సేవలు కూడా వినియోగదారులను సులభంగా ప్రామాణీకరించడానికి, ఆన్‌బోర్డ్ చేయడానికి ఆధార్‌ను ఉపయోగిస్తున్నాయి. అయితే ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేటింగ్ రూల్స్ 2016 ప్రకారం ఆధార్ నంబర్ హోల్డర్‌లు తమ డేటా కచ్చితత్వాన్ని కాపాడుకోవడం కోసం ఎన్‌రోల్‌మెంట్ తేదీ నుంచి కనీసం పది సంవత్సరాలకు ఒకసారి ఆధార్‌లో తమ సపోర్టింగ్ పేపర్‌లను అప్‌డేట్ చేయాల్సి ఉంది. అందువల్ల ఈ ఏడాది జూన్ 14 వరకూ ఈ సేవను ఫ్రీగా అందించిన ప్రభుత్వం తాజాగా గడువును పెంచింది.

**కాబట్టి ఆధార్ అప్‌డేట్ గురించి కీలక విషయాలు**

ఆధార్ నంబర్ హోల్డర్లందరూ తమ డేటా కచ్చితత్వాన్ని నిర్ధారించుకోవడానికి ఎన్‌రోల్‌మెంట్ తేదీ నుంచి కనీసం పదేళ్లకు ఒకసారి ఆధార్‌లో తమ సపోర్టింగ్ డాక్యుమెంట్లను అప్‌డేట్ చేయాలని యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడీఏఐ) సూచించింది. యూఐడీఏఐ నెటిజన్ల కోసం ఆధార్ కార్డ్ పత్రాల నవీకరణ కోసం ఉచిత సర్వీస్‌ను ప్రారంభించింది. గతంలో ఈ గడువు జూన్ 14 వరకూ ఉండగా ప్రస్తుతం సెప్టెంబర్ 30 వరకూ ఉంచింది. ఈఉచిత సేవ ప్రత్యేకంగా మైఆధార్ పోర్టల్‌లో అందుబాటులో ఉండాలి. అయితే మీరు భౌతిక ఆధార్ కేంద్రాలను ఉపయోగించాలనుకుంటే రూ. 50 ఛార్జీ ఇప్పటికీ వర్తిస్తుంది.

# ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలో అధికారుల నియామకాలు, బదిలీలపై నియంత్రణ కోసం తెచ్చిన జాతీయ రాజధాని ప్రాంత బిల్లు (సవరణ)-2023 లోక్‌సభ ఆమోదం పొందింది. ఈ బిల్లుని మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టగా.. నేడు ఈ బిల్లు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసన తెలపడం, సభలో గందరగోళ వాతావరణం నెలకొనడంతో.. బుధవారం సభ వాయిదా పడింది. గురువారం కూడా ఈ బిల్లుపై వాడివేడిగా చర్చ సాగింది. దీనికి ఆమోదం తెలపకూడదని ప్రతిపక్షాలు గట్టిగానే డిమాండ్ చేశాయి. ఇలా ప్రతిపక్షాల ఆందోళన మధ్యే స్పీకర్ ఈ బిల్లు పొందినట్లు స్పీకర్ ప్రకటించారు.

బిల్లుపై ఓటింగ్ సమయంలో ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్రహోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కోసమే ఢిల్లీ సర్వీసుల బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయన్నారు. దేశ రాజదానిలో అధికారులను ఎవరు నియంత్రిస్తారనే దానిపై సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీకి సంబంధించిన ఏదైనా సమస్యపై చట్టాలు చేసే హక్కు కేంద్రానికి ఉందని సుప్రీం కోర్టు ఆదేశాలు చెబుతున్నాయని గుర్తు చేశారు. ఢిల్లీ కోసం చట్టాలు చేసేందుకు కేంద్రాన్ని అనుమతించే నిబంధనలు రాజ్యాంగంలోనూ ఉన్నాయన్నారు. మరోవైపు మణిపూర్ అంశంపై చర్చకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని అమిత్‌షా స్పష్టం చేశాడు. ప్రతిపక్షాల దృష్టంతా ఎన్నికలపైనే ఉందని, మణిపూర్‌పై లేదని ఆయన వ్యాఖ్యానించారు.

ఇలా ఉంటే బిల్లు లోక్‌సభ ఆమోదం హొందడానికి ముందే...ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఢిల్లీ ప్రజలను బానిసలుగా చేసేందుకే కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిందని విమర్శించారు. ఢిల్లీ ప్రజల హక్కుల్ని కాలరాసేందుకే ఈ బిల్లు తీసుకొచ్చారు. ఢిల్లీ ప్రజలను నిస్సహాయులను చేసేందుకు కేంద్రం పట్ట పన్నింది. 'ఇండియా' కూటమి ఓనిని కల్పితంగా అడ్డుకుంటుందని కేజ్రీవాల్ అన్నారు. ఆప్ ఎంపీ సస్పెన్షన్ ఈ బిల్లుపై చర్చ సందర్భంగా స్పీకర్ వైపు పత్రాలు విసిరేసినందుకు ఆప్ ఎంపీ సుశీల్ కుమార్ రింకూను స్పీకర్ ఓం బిర్లా సస్పెండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు ఎంపీ సుశీల్ కుమార్‌పై సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ స్పష్టం చేశారు.

**నాకు పెళ్లయింది, కోపం రాదు: రాజ్యసభలో నవ్వులు పూయించిన ఉప రాష్ట్రపతి**

మణిపూర్ హింసాకాండ జ్వాలల వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పార్లమెంటులో గురువారం నవ్వులు విరిశాయి. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్య జరిగిన సంభాషణతో సభ్యులు గొల్లుమని నవ్వారు. రాజకీయ నినాదాలకు కాసేపు విరామం ఇచ్చి, ఆనందించారు. మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ, రూల్ 267కు ప్రాధాన్యం ఇస్తూ సభా కార్యకలాపాలను వాయిదా వేయాలని, మణిపూర్ సమస్యపై చర్చను చేపట్టాలని కోరారు. ఈ డిమాండ్‌ను అంగీకరించాలంటే, ఏదో ఓ కారణం ఉండాలని మీరు చెప్పారు. నేను మీకు కారణాన్ని చూపించాను.బుధవారం కూడా ఇదే విషయం అడిగాను. కానీ బహుశా మీరు కోపంగా ఉండి ఉంటారు అని అన్నారు. దీంతో ధన్‌కర్ అనూహ్యంగా సరదాగా స్పందించారు.

నాకు పెళ్లయి 45 ఏళ్లవుతోంది. నాకు కోపం ఎందుకొస్తుంది.. నన్ను నమ్మండి అని ధన్‌కడ్ అన్నారు. దీంతో సభ్యులంతా గొల్లుమని నవ్వారు.

## నేడు లాల్‌బాగ్ ఫ్లవర్ షోను ప్రారంభించనున్న సీఎం సిద్ధరామయ్య



కర్ణాటక : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కర్ణాటకలో లాల్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన 214వ ఫ్లవర్ షో రేపటి నుంచి (లాల్‌బాగ్ ఫ్లవర్ షో 2023) ప్రారంభం కానుంది. రేపు సాయంత్రం 6 గంటలకు లాల్ బాగ్ షోను సీఎం సిద్ధరామయ్య ప్రారంభించనున్నారు. ఆగస్టు 4 వ నుంచి ఆగస్టు 15 వరకు ఫ్లవర్ షో నిర్వహించనున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని.. అదే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వాటిపై కఠినంగా వ్యవహరించాలని ఉద్యానశాఖ నిర్ణయించింది.

76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్ణాటకలోని లాల్‌బాగ్‌లో 214వ ఫ్లవర్ షోను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది విధానసౌధ, మాజీ ముఖ్యమంత్రి కెంగల్ హనుమంతయ్యల కాన్సెప్ట్‌లో ఫ్లవర్ షో ఏర్పాటు కానుంది. ఇందుకోసం మరో 2 కోట్లు వెచ్చిస్తున్నామని, 69 రకాల పూలు ఈసారి ఫ్లవర్ షో అందాన్ని పెంచనున్నాయి. ఈ ఏడాది 10 నుంచి 12 లక్షల మంది వచ్చే అవకాశం ఉంది. ఫల, పూల ప్రదర్శనలో పలు కళలు, హస్తకళల కార్యక్రమాలను ఏర్పాటు చేసి మొత్తం 10 రోజుల పాటు ఫ్లవర్ షో నిర్వహించనున్నారు.

**200 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు**

పాఠశాల విద్యార్థులకు ఫ్లవర్ షో ఉచిత ప్రవేశాన్ని కల్పించారు. అంతేకాదు పాఠశాల విద్యార్థులకు పోటీ నిర్వహించనున్నారు. ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేశామని, మెట్రో, బీఎంటీసీ బస్సుల్లో అంత మంది వస్తే రద్దీ తగ్గుతుందని ఉద్యానవన శాఖ కోరింది. ప్రజల సౌకర్యార్థం నాలుగు గేట్లలోనూ లోనికి అనుమతించారు. ఫ్లవర్ షోకు వచ్చే వారికి ఎంట్రీ ఫీజు పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.30గా నిర్ణయించి.. 200 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

అదే విధంగా లాల్‌బాగ్‌లో కుక్కల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా.. కుక్కలకు కూడా వ్యాక్సిన్ వేయించామని చెప్పారు. ఫ్లవర్ షో జరిగే 10 రోజులకు ప్రతిరోజూ 30 మంది పోలీసులు, 200 మంది ఉద్యానవన సిబ్బందిని నియమించామన్నారు. ఆరోగ్య సంరక్షణ కేంద్రం, రెండు అంబులెన్స్‌లు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు.

## భారత్‌లోకి టెస్లా ఎంట్రీ..

- పూణేలో మొదటి కార్యాలయం ఏర్పాటు..
- అద్దె నెలకు రూ.11.65 లక్షలు




ఢిల్లీ : గ్లోబల్ కంపెనీ అయిన టెస్లా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్‌లోకి ప్రవేశించడానికి ఆసక్తిగా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన తర్వాత కంపెనీ సీఈఓ యజమాని ఎలోన్ మస్క్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. టెస్లా కంపెనీ భారత్‌తో సహా ఆసియాలో ఎలక్ట్రిక్ మార్కెట్‌పై దృష్టి సారిస్తోంది. భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టేందుకు కంపెనీ సన్నాహాలు చేస్తోంది. కంపెనీ కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక రాయితీని ఇవ్వాలని కోరుతుండగా, దీనిపై ఇంకా పూర్తి స్థాయిలో క్లారిటీ లేదు. అయితే కంపెనీ మరో అడుగు ముందుకేసింది. పూణేలో ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. దక్షిణాది రాష్ట్రంలో ఓ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కంపెనీ సన్నాహాలు చేస్తోందని గతంలో చర్చలు జరిగాయి. కానీ కంపెనీ పూణేలో టెంట్ వేసింది.

**పూణేలో కంపెనీ కార్యాలయం**

టెస్లా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తోంది. టెస్లా ఇండియా మోటార్ అండ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ పూణేలోని పంచషీల్ బిజినెస్ పార్క్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేయబోతోంది. అందుకోసం అద్దె ప్రాతిపదికన కూడా కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది. కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రితో చర్చించిన తర్వాత టెస్లా ఈ చర్య తీసుకుంది.

# చైనా బీఆర్ఐ ప్రాజెక్టులో చేరడం తొందరపాటు: ఇటలీ

రోమ్: నాలుగేళ్ల క్రితం చైనా 'బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)' ప్రాజెక్టులో చేరడం తొందరపాటు, వినాశకర నిర్ణయమని ఇటలీ రక్షణ మంత్రి గొయిదో క్రొసెటో చెప్పారు. ఈ నిర్ణయం వల్ల తమ దేశ ఎగుమతులు పెరగలేదన్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొత్త సిల్క్ రోడ్‌లో చేరాలనేది తొందరపాటులో తీసుకున్న నిర్ణయం, దారుణమైన అడుగు అని 'కొరియర్ డెలా సెరా' అనే వార్తా పత్రికతో మాట్లాడుతూ గొయిదో క్రొసెటో అన్నారు. దీనివల్ల ఇటలీకి చైనా ఎగుమతులు ఎన్నో రెట్లు పెరిగాయి. కానీ, చైనాకు ఇటలీ ఎగుమతులపై ఇది అంతగా ప్రభావం చూపలేదు అని క్రొసెటో వ్యాఖ్యానించారు. అయితే, ఈ ప్రాజెక్ట్ వల్ల ఇరు దేశాలకు ప్రయోజనం కలుగుతోందని చైనా ఇటీవలే పేర్కొంది. చైనాతో సంబంధాలకు నష్టం వాటిల్లకుండా ఈ ప్రాజెక్ట్ నుంచి ఎలా తప్పుకోవాలనేదే ప్రస్తుతం అతి ముఖ్యమైన సమస్య అని క్రొసెటో అన్నారు. చైనా మాకు పోటీదారు అనేది నిజం. కానీ, చైనా మాకు భాగస్వామి కూడా. అంతర్జాతీయ స్థాయిలో చైనా మరింత దూకుడైన వైఖరిని అవలంబిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇటలీ ఎలాంటి విపరీత పరిణామాల బారిన పడకుండా ఈ ఒప్పందం నుంచి బయటపడే మార్గాన్ని ఆలోచించాలి అని క్రొసెటో వివరించారు. చైనా తమకు పోటీదారు మాత్రమే కాదని, భాగస్వామి కూడా అని ఇటలీ రక్షణ మంత్రి గొయిదో క్రొసెటో చెప్పారు.

**చైనా వెళ్లనున్న ఇటలీ ప్రధాని**

ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని గత జూలై 27న వైట్‌హౌజ్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను కలిశారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, చైనా బీఆర్ఐ అంశంపై నిర్ణయం




తీసుకోవడానికి తమ ప్రభుత్వానికి డిసెంబర్ వరకు సమయం ఉందని చెప్పారు. త్వరలోనే చైనాలో పర్యటిస్తానని కూడా వెల్లడించారు.

**చైనా-ఇటలీ ఒప్పందం ఎలా కుదిరింది?**

ఇటలీలోని గత ప్రభుత్వం 2019 మార్చిలో బీఆర్ఐ ప్రాజెక్ట్ కోసం చైనాతో ఒప్పందం కుదుర్చుకుంది.

ఇటలీ ఆర్థిక మంత్రి జియోవానీ ట్రియా, 2018 చైనా పర్యటన అనంతరం ఈ ప్రాజెక్టులో చేరాలని ఇటలీ నిర్ణయించుకుంది. దీంతో అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో పాటు పశ్చిమ దేశాల్లోని దాని ఇతర మిత్రదేశాలు ఈ విషయంలో ఇటలీని విమర్శించాయి. అయితే, ఈ ఏడాది మే నెలలో ఇటలీ కొత్త ప్రధాని జార్జియా మెలోని ఈ ఒప్పందం నుంచి తాము వైదొలగాలని అనుకుంటున్నట్లు సంకేతాలు ఇచ్చారు.

బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగిన తర్వాత కూడా చైనాతో మెరుగైన సంబంధాలు కొనసాగించడం అసాధ్యమేమీ కాదని అన్నారు. ఈ ఒప్పందం 2024 మార్చిలో ముగుస్తుంది. ఆ తర్వాత ఆటోమెటిక్‌గా పునరుద్ధరణ జరుగుతుందని వార్తా సంస్థ రాయిటర్స్ పేర్కొంది. ఒకవేళ ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలనుకుంటే రెండు పక్షాల్లో ఎవరైనా మూడు నెలల ముందుగానే ఆ సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది.

**చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ అంటే ఏంటి?**

చారిత్రక కాలం నాటి సిల్క్ రూట్‌ను పునర్నిర్మించాలనే ఆలోచనపై బీఆర్ఐ ప్రాజెక్ట్ భావన ఆధారపడి ఉంది. దీని ద్వారా చైనాను యూరప్‌తో పాటు ఇతర దేశాలకు అనుసంధానం చేయాలని చూస్తున్నారు. సిల్క్ రూట్ అనేది ఒకే రహదారి లేదా మార్గం కాదు. ఇది రహదారుల నెట్‌వర్క్, దీని ద్వారా వాణిజ్యం మాత్రమే కాకుండా సంస్కృతి మార్పిడులు కూడా జరిగాయి. దాదాపు 6,437 కిలోమీటర్లు ఉండే ఈ రూట్- గోబీ ఎడారి, పామీర్ కొండలు వంటి ప్రపంచంలోని అనేక క్లిష్టమైన, ప్రయాణానికి అనుకూలంగా లేని ప్రాంతాల గుండా సాగుతుంది. 2013లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ వాణిజ్య మార్గాన్ని పునర్నిర్మించాలని భావించారు. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌ను ప్రారంభించారు. ఈ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రాజెక్ట్ మొదలైన పదేళ్ల కాలంలోనే ఇది ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఓషియానియా వరకు విస్తరించింది. ఈ ప్రాజెక్ట్ కింద చైనా ప్రపంచవ్యాప్తంగా భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పెట్టుబడులు పెడుతుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రణాళిక ద్వారా భౌగోళిక, రాజకీయ, ఆర్థిక ప్రాభవాన్నిపెంచుకోవడానికి చైనా ప్రయత్నిస్తున్నదని విమర్శకులు చెబుతున్నారు.

## యువతిని బంధించి పద్నాలుగేళ్లుగా అత్యాచారం



మాస్కో: తన ఇంటికి వస్తే మందు పార్టీ ఉందని, ఇద్దరం కలిసి మద్యం తాగుదామని తనకు పరిచయమైన యువతికి మాయమాటలు చెప్పాడు. పార్టీయే కదా.. పిలిచాడని అతడి ఇంటికి వెళ్తే.. గదిలో బంధించాడు. తర్వాత అత్యాచారం చేశాడు. అప్పుడు కూడా ఆమెను వదిలిపెట్టలేదు. తన ఇంట్లోనే కట్టేసి... ఏకంగా 14 ఏళ్లపాటు అలాగే నరకం అంటే ఏంటో చూపించాడు. వందలసార్లు అత్యాచారానికి పాల్పడి.. తనను సెక్స్ బానిసగా మార్చేశాడు. చిత్రహింసలకు గురిచేసి పైశాచిక ఆనందం పొందేవాడు. అత్యంత దారుణమైన ఈ సంఘటన రష్యాలో చోటుచేసుకుంది. బాధితురాలిపై1000 సార్లకు పైగా అత్యాచారానికి పాల్పడి.. పైశాచికత్వం ప్రదర్శిస్తూ, నరకం చూపించాడు. అంతేకాదు, మరో మహిళను తీసుకొచ్చి, అతి కిరాతకంగా ఆమె చూస్తుండగానే హత్య చేశాడు. చివరికి ఆ రాక్షసుడి చెర నుంచి బాధితురాలు తప్పించుకుని పోలీసుల్ని ఆశ్రయించింది.

## ఆస్ట్రేలియాలో రోడ్డు ప్రమాదం.. భారత విద్యార్థి మృతి




మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియాలో మాస్టర్స్ డిగ్రీ చదువుతూ ఊబర్ ఈట్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న 22 ఏళ్ల భారత విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సిడ్నీలో బాధిత విద్యార్థి బైక్‌పై వెళుతుండగా అతడి వాహనం ఎస్‌యూవీని ఢీ కొనడంతో ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని ముంబైకి చెందిన అక్షయ్ దీపక్ దౌల్తానిగా గుర్తించారు. అక్షయ్ ఆస్ట్రేలియాలో మాస్టర్స్ చేస్తూ ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. న్యూ సౌత్ వేల్స్‌లో అతడు ప్రయాణిస్తున్న బైక్ ఒక ఎస్‌యూవీని ఢీ కొనడంతో మరణించాడని ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలిపింది. మాక్వెరి యూనివర్సిటీలో ఫైనాన్స్‌లో మాస్టర్స్ చేస్తున్న అక్షయ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా వచ్చాడు. ఖర్చుల కోసం అతడు వారానికి మూడుసార్లు ఊబర్ ఈట్స్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. రోడ్డు ప్రమాదం అనంతరం అక్షయ్‌ను రాయల్ నార్త్ షోర్ అస్పత్రికి తరలించగా కొద్దిసేపటికే మరణించాడని వైద్యులు తెలిపారు.

# పాక్ ప్రధాని నోట చర్చల మాట: స్పందించిన భారత్



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది. పాకిస్థాన్ సహా పొరుగున ఉన్న అన్ని దేశాలతో సత్సంబంధాలనే కోరుకుంటున్నట్లు తెలిపింది. భారత్‌తో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఢిల్లీతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఈ వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. పొరుగు దేశాలతో సాధారణ సంబంధాలను కోరుకుంటున్నామని, కానీ ఉగ్రవాదరహిత వాతావరణం ఉండాలని తేల్చి చెప్పింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ వెల్లడించారు. ఈ సంబంధాలు ఉగ్రవాదం, హింసకు తావులేని విధంగా ఉండాలన్నారు. ఈ సమస్యపై పాకిస్థాన్ ప్రధాని చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన నివేదికలను చూశామని, పాకిస్థాన్ సహా మన పొరుగు దేశాలన్నింటితో సాధారణ సంబంధాలను కోరుకుంటున్నామని, భారతదేశ స్పష్టమైన, స్థిరమైన వైఖరి అందరికీ తెలిసిందేనని అరిందమ్ పేర్కొన్నారు. హింస, శత్రుత్వం లేని వాతావరణం అవశ్యమన్నారు.

# ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చేశాం: రష్యా



మాస్కో: కలుగా ప్రాంతంలో ఆరు ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చేసినట్లు రష్యా తెలిపింది. ఉక్రెయిన్ ఫిరంగి దాడిలో ఖెర్సన్ ప్రాంతంలో కనీసం ఇద్దరు వ్యక్తులు గాయపడినట్లు రష్యన్ మీడియా నివేదించింది. మాస్కోకు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న కలుగా ప్రాంతంలో ఆరు ఉక్రేనియన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. గత రాత్రి, మానవరహిత వైమానిక వాహనాల ద్వారా తీవ్రవాద దాడి చేసేందుకు ఉక్రెయిన్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని కలుగా ప్రాంతంలో అడ్డుకున్నాం. ఆరు డ్రోన్‌లను ధ్వంసం చేశామని తెలిపింది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదంది. ఇటీవలి నెలల్లో డ్రోన్ దాడుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉక్రెయిన్ వాటికి బాధ్యత వహించనప్పటికీ, రష్యా భూభాగంపై దాడులు "అనివార్యమైన, సహజమైన మరియు ఖచ్చితంగా న్యాయమైన ప్రక్రియ" అని ఉక్రేనియన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ అన్నారు.

# భారత్ రేటింగ్ పెంచి, చైనా రేటింగ్ తగ్గించిన మోర్గాన్ స్టాన్లీ




న్యూఢిల్లీ : ప్రముఖ అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత దేశానికి తీపి కబురు చెప్పింది. ప్రధాన ఆసియా ఆర్థిక వ్యవస్థల రేటింగ్స్‌ను సవరిస్తూ, భారత దేశ రేటింగ్‌ను 'ఓవర్ వెయిట్'కు అప్‌గ్రేడ్ చేసింది. అదే సమయంలో చైనాకు చేదు వార్త వినిపిస్తూ, ఆ దేశ రేటింగ్‌ను 'ఈక్వల్ వెయిట్ 'కు డౌన్‌గ్రేడ్ చేసింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి ఈ రేటింగ్స్ ఇచ్చింది. భారత దేశ రేటింగ్‌ను 'ఓవర్ వెయిట్'కు అప్‌గ్రేడ్ చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. భారత దేశంలో అమలు చేస్తున్న సంస్కరణలు, సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ సుస్థిరత ఎజెండా వల్ల మూలధన వ్యయం, లాభాలు పటిష్టంగా ఉంటాయని అంచనా వేసింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియో నిధుల రాక సానుకూలంగా ఉన్నాయని, దీనికి కారణం భారత దేశం సంస్కరణలకు, సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి కట్టుబడి పనిచేస్తుండటమేనని తెలిపింది. చైనా ఆర్థిక వ్యవస్థపై మోర్గాన్ స్టాన్లీ విశ్లేషకులు ఆందోళన వ్యక్తంచేశారు. చైనా ప్రభుత్వం ఉద్దీపన ప్యాకేజీలను ప్రకటించడం వల్ల షేర్ మార్కెట్‌లో ర్యాలీ జరుగుతోందని, జాగ్రత్తగా వ్యవహరించాలని పెట్టుబడి దారులను హెచ్చరించింది. లాభాలను స్వీకరించాలని సలహా ఇచ్చింది. చైనా ప్రభుత్వం క్రమంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని, అయితే ఇవి స్టాక్ మార్కెట్ లాభాలు స్థిరపడటానికి సరిపోవని తెలిపింది. లోకల్ గవర్నమెంట్ ఫైనాన్సింగ్ వెహికిల్ రుణం, స్థిరాస్తులు, లేబర్ మార్కెట్, భౌగోళిక, రాజకీయ అంశాలు వంటివి చెప్పుకోదగ్గ స్థాయిలో మెరుగుపడాలని తెలిపింది. ఇవి ఫ్యూచర్ ఇన్‌ఫ్లోస్, రీ-రేటింగ్ పొటెన్షియల్‌లపై ప్రభావం చూపుతాయని వివరించింది.


ప్రాజెక్టుల దగ్గర
ప్రజా నాయకుడు
పబ్జీ ఆటలో
విధ్వంసకారుడు
సాగునీటి ప్రాజెక్టులను
ఇలా నాశనం చేసావు...
రైతు జీవితాలంటే
నీకు ఆటయిపోయిందా జగన్ రెడ్డీ?